ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**గురువారము, జూలై 26, 2007**

**1వ శా. ప. II స. వాల్యూం -- III నంబరు --2**

**శక సంవత్సరము - 1929, శ్రావణం - 4**

**THURSDAY, THE 26th JULY, 2007**

**1 L.C. II S. VOL-- III No. - 2**

4 - Sravan, 1929 - S.E.

#

శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పాలడుగు వెంకటరావు |
| | | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీమతి పుల్లా పద్మావతి |
| | | శ్రీ పి. యాదగిరి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి.సుశీల |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
## అధికార నివేదిక

(మొదటి శాసన పరిషత్తు )
(రెండవ సమావేశము : ఎనిమిదవ రోజు )
**గురువారము, జూలై 26, 2007**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

&&&&&&&&&&

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)
3. ప్రకటన

   ఎం.ఎల్.సి.లకు రాజాజీ ఇన్‌స్టిట్యూట్ వారిచే ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి
4. 70వ నియమము క్రింద ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల అంశము

   ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న అధ్వాన్న పరిస్థితులను గురించి
5. ప్రభుత్వ బిల్లు
6. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు
7. సభా సమక్షంలో పెట్టబడిన పత్రములు
8. ప్రకటన

   ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి, ప్రభుత్వ రంగ సంస్థల సమితీలకు
   2007-2008 సంవత్సరానికిగాను కొంత మంది శాసన పరిషత్తు సభ్యుల ఎన్నిక గురించి
9. అనధికార తీర్మానములు
10. లఘుచర్చ

    జీవో ఎం.ఎస్.నెం.34 గురించి


---------

## సభా కార్యక్రమము

మిస్టర్ చైర్మన్ః గౌరవ సభ్యులు బసవపున్నయ్య గారి ఆరోగ్యం కుదుటపడింది. నేను నిన్న రాత్రి నిమ్స్ డైరెక్టర్ డా. ప్రసాద రావు గారితో మాట్లాడాను. నిన్నంతా అబ్జర్వేషన్‌లో వుంచినట్లు చెప్పారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగుంది. ఆయన ఈ రోజు హౌస్‌కు అటెండ్ అవుతున్నారు.

శ్రీ దాడి వీరభద్ర రావుః సార్ ఓబులాపురం మైనింగ్ దగ్గర జరిగిన సంఘటనల గురించి టేకప్ చేయండి......

శ్రీమతి పి.సబితా రెడ్డిః సార్, మీరు ఆదేశిస్తే స్టేట్‌మెంట్ ఇస్తాను.

మిస్టర్‌చైర్మెన్ః క్వశ్చనవర్ తరువాత మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి రెడీగా వున్నారు.

శ్రీమతి పి.సబితా రెడ్డిః సార్ ఇవ్వాళ మీ నుండి డైరెక్షన్ వచ్చింది కాబట్టి స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేసి రేపు ఇస్తాను.

శ్రీ జి.తిప్పేస్వామిః సార్ మన కౌన్సిల్ సమావేశాలు జరిగేటప్పుడు ఇక్కడ ప్రత్యేకంగా ఒక డ్యూటీ డాక్టర్‌తో సహా ఒక అంబులెన్స్ కూడా రెడీగా వుంచాల్సిన అవసరమున్నది.

మిస్టర్ చైర్మ న్ః మీరు మంచి సూచన చేశారు. నేను ఆ మేరకు సంబంధించిన వారికి ఇన్‌స్ట్రక్ట్ చేయటం జరిగింది. Now Question Hour Question No. 124. There is also short discussion on this question. So we will club this question with short discussion . So, we will take next question

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### చెఱకు పంట ఉత్పత్తి

ప్రశ్న నెం.**62 (38)**

శ్రీ ఆర్.సత్యనారాయణ, కపిలవాయి దిలీప్‌కుమార్ – గౌరవనీయులైన భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుత సంవత్సరంలో ఉత్పత్తి చేసిన చెరకు పరిమాణమెంత?

ఆ. ఉత్పత్తి చేసిన మొత్తం చెరకును గానుగాడడం జరిగిందా?

ఇ. లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి?

**భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీమతి డా.జె.గీతారెడ్డి ) ః**

అ. తెలంగాణా ప్రాంతంలొ ప్రస్తుత సంవత్సరంలో ఉత్పత్తి చేసిన చెరకు పరిమాణం 48.67 లక్షల మెట్రిల్‌టన్నులు.

ఆ. 14,900 మెట్రిక్ టన్నుల (అంటే 0.30 శాతం ) అతి కొద్ది పరిమాణాన్ని వదిలి వేస్తూ, 99.70 శాతం చెరకును (అంటే48.52 లక్షల మెట్రిక్ టన్నులు ) గానుగాడడానికి వీలుపడలేదు.

ఇ. మెదక్, నిజామాబాద్ జిల్లలలోని రెండు చక్కెర ఫ్యాక్టరీలలో యాంత్రిక, సాంకేతిక సమస్యల వల్ల చెరకును గానుగాడడానికి వీలుపడలేదు.

శ్రీ ఆర్.సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెప్పిన సమాధానంతో నేను పూర్తిగా ఏకీభవించడం లేదు. ఎందుకంటే తెలంగాణా జిల్లాలలో ప్రధానంగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో చెరకును ఎక్కువగా పండిస్తున్నారు. అందులో ఒక్క మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ప్రాంతంలో అగ్రిమెంట్ మీద 11 వేల టన్నులు, నాన్ అగ్రిమెంట్ మీద ఐదు వేల టన్నులు, ఇంకా నారాయణ ఖేడ్‌లో పదివేల టన్నులు, మరియు నిజామాబాద్, కరీనంనగర్ జిల్లాలలో అనేక వేల టన్నుల చెరకు క్రషింగ్ కాకుండా మిగిలిపోయి వున్నది. ఆయా ప్రాంతాల రైతులకు కనీసం వంద కోట్ల రూపాయల విలువైన చెరకు పంట క్రషింగ్ కాకుండా మిగిలిపోయినందున దానిని తగులబెట్టుకోవలసిన దుస్థితి ఏర్పడింది. నిజామాబాదు జిల్లలోని కామారెడ్డిలో గల గాయత్రి సుగర్ ఫ్యాక్టరీ వారు క్రషింగ్ లేట్‌గా స్టార్ట్ చేయడం వలన మెదక్, కరీనంనగర్ జిల్లాల చెరకును అక్కడికి తరిలించటంతో లోకల్ రైతులకు సంబంధించి క్రషింగ్‌సమస్య ఏర్పడింది. అంతే కాకుండా ఇ.జి.ఎస్. కార్యక్రమాలు చేయడానికి కూడా అక్కడ లేబర్ దొరకనందువల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ కారణాల వల్ల రైతులు లేబర్స్‌కు 75 శాతమిచ్చి 25 శాతం తాము తీసుకుంటామన్నా ఎవరూ ముందుకు రాకపోవటంతో ఒక రైతు సూసైడ్ చేసుకోవడం జరిగింది. నలుగురు రైతులు గుండెపోటుతోచనిపోవడం జరిగింది. ఇటువంటి సంక్షోభ పరిస్థితుల్లో ఈ సంవత్సరం రైతులు చెరకు సాగుచేయలేని పరిస్థితి వచ్చింది. అందువల్ల ప్రస్తుతం చెరకు రైతులకు ఏర్పడిన సంక్షోభాన్ని గట్టెక్కించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. చెరకు రైతులకు కలిగిన సంక్షోభం తొలగించడానికి 1. చెరకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి, 2. మహారాష్ట్రలో మాదిరిగా క్రషింగ్ కాకుండా మిగిలిపోయిన చెరకుకు ఎకరాకు రు. 10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి,3. కర్నాటక రాష్ట్రంలో మాదిరిగా క్రషింగ్ కాని చెరకు పంటకు ఎకరాకు రు. 25 వేల చొప్పున రుణాల మాఫీ చేయాలి మరియు 4 ఆత్మహత్య చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని నేను కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మెదక్ జిల్లాకు చెందిన వారు. నేను కూడా మెదక్ జిల్లకు చెందిన వ్యక్తినే కాబట్టి సభ్యుల ఆవేదన నేను అర్థం చేసుకున్నాను. అయితే వారు చెప్పిన విషయాలు పూర్తిగా వాస్తవం కాదు. దీనికి ప్రియాంబుల్ చెప్పాల్సిన అవసరమున్నది. చెరకు రైతులకు ఈ సారి వచ్చిన సమస్య ఒక్క తెలంగాణాకే సంబంధించినది కాదు. ఇది రాష్ట్రవ్యాపితంగానేకాక మన దేశంలోనే కాక మొత్తం ప్రపంచవ్యాప్తంగా వచ్చింది. ఎందుకంటే there is a glut of sugar. చెరకు ధరలు బాగా పెరగటంవల్లఈసారి కేన్ ఎక్కువగా వేయటంజరిగింది. ఎందుకంటే టన్నుకు ధర రు.22 వందలవరకు పోయింది. దానితో ఎక్సెస్ పంట

అయిపోయింది.  అయితే ఇప్పుడు ధరలు టన్నుకు రు. 11వందలు, 12 వందలకు పడిపోయింది. జాగిరి ధరలు కూడా రు. 1150 నుండి రు. 650 కి పడిపోయాయి. అయినప్పటికీ  రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది.

ఉ.10.10

మీద్వారా గౌరవ సభ్యులు సత్యనారాయణగారికి చెప్పేదేమంటే, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది, మాది రైతు ప్రభుత్వం కాబట్టి ఏవైతే నిర్వీర్యమైన సహకార చక్కెర కార్మాగారాలున్నాయో వాటిని రైతుల మొర మేరకు పునరుద్ధరించిన ఘనత ఈ ప్రభుత్వానికి వుంది.  మేము రైతులతో వున్నాం, రైతులతో సహకరిస్తున్నామని గౌరవ సభ్యులకు ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.  సియం గారు చాలా దూరదృష్టితో, ఇలాంటి సమస్య ఉత్పన్నం కాబోతుందని చెప్పి మేము లాస్ట్ ఇయర్ అక్టోబర్, డిసెంబర్ నుంచే సమస్యల పరిష్కారం కొరకు అందరికీ చెప్పిందేమంటే, మీరంతా చాలా ఎక్కువగా చెరకు వేసుకున్నారు, మీరు దయచేసి ఎక్కడ కావాలంటే అక్కడ ఇచ్చుకోండి, జాగరీకి ఇస్తారా, ఇతర రాష్ట్రాలకు ఇస్తారా, రాష్ట్రంలో వున్న ఫ్యాక్టరీలకు ఇస్తారా ఇచ్చుకోండని చెప్పడం జరిగింది.  ముఖ్యమంత్రిగారు ఏమని ఆదేశాలు ఇచ్చారంటే whether it is in the corporate sugar factory or private sugar factory అగ్రిమెంటెడ్ కేన్ మాత్రమే గాకుండా నాన్ అగ్రిమెంటెడ్ కేను కూడా క్రష్ చేయాలని చాలా గట్టిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.  ప్రైవేటు క్రషర్స్ ఏమన్నారంటే, మేము అగ్రిమెంటెడ్ కేన్ మాత్రమే క్రష్ చేస్తాం, నాన్ అగ్రిమెంటెడ్ కేన్ మాకు అవసరం లేదని అన్నారు.  అప్పుడు వారికి ఇన్సెంటివ్ ఇస్తూ, మన దగ్గర టోటల్గా 9 లక్షల టన్నుల నాన్ అగ్రిమెంటెడ్ కేన్ వస్తే, దానికి ప్రభుత్వం రూ. 9కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.  మీ లాస్ ను మేము భరిస్తామని చెప్పి, టన్నుకు వంద రూపాయలు ఇస్తామని చెప్పి, 9 లక్షల టన్నులకు రూ. 9కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. నేను మెదక్ జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తున్నాను కాబట్టి, మెదక్ జిల్లా రైతులకే ఎక్కువ సమస్య వుంది కాబట్టి , తెలంగాణాలో మెదక్ జిల్లాలోనే ఎక్కువ కేన్ పండిస్తున్నారు కాబట్టి, మెదక్ రైతులకు ట్రాన్స్పోర్టు ఛార్జీలు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని ఒప్పించి, వారికి వంద నుంచి నూటా యాభై వరకు ఇవ్వడం జరిగింది.  చాలా డీటెయిల్స్ ఇక్కడ వున్నాయి, అన్నీ చదవాలంటే సమయం పడుతుంది.  ఆ డీటెయిల్స్ కావాలంటే మీకు పంపిస్తాను, వాటిని గౌరవ సభ్యులకు పంపించండి.  కొత్తగా వచ్చిన మెదక్ జిల్లాలోని ట్రైడెంట్ షుగర్స్, అలాగే నిజామాబాదు జిల్లా, మాగి లో గల జియస్ఆర్ షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి సమస్యలున్నాయి.  ట్రైడెంట్ షుగర్స్లో 4500 టన్నులు క్రష్ కాలేదు.  క్రష్ ఎందుకు కాలేదంటే అక్కడ లేబర్ దొరకడం లేదు.  వాళ్లు జూన్ ఎండింగ్ వరకూ క్రష్ చేశారు.  అయితే బాగా వర్షాలు పడడం వల్ల, లేబర్ దొరకకపోవడం వల్ల, వాళ్లు పట్టించుకోలేదు, వాళ్లు పంపలేదు కాబట్టి క్రషింగ్ జరగలేదు.  4500 టన్నులు బాకీ వుంది కాబట్టి ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని పిలిపించి, రైతులకు అన్యాయం చేయవద్దు అని చెప్పాం .  ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు.  నిన్నటి నుంచి పంపిణీ మొదలైందని నాకు సమాచారం వచ్చింది.  ఈరోజు ఇక్కడికి వచ్చిన డిస్ట్రిక్ట్ కేన్ కమిషనర్ ద్వారా నాకు సమాచారం వచ్చింది that distribution of this compensation is being given.  The additional amount of Rs. 5000 will be paid later ముందు రూ. 5వేలు ఇచ్చిన తర్వాత మిగిలిన రూ. 5వేలు తర్వాత ఇస్తారు.  జియస్ఆర్ యాజమాన్యాన్ని కూడా పిలిపించాం. One of their Officers came and talked to me.  ఇవ్వకపోతే వారి మీద యాక్షన్ తీసుకుంటామని కూడా కమిషనర్ చెప్పడం జరిగింది.  వారికి నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది. రైతులను ఆదుకోవడానికి ఈ చర్యలన్నీ తీసుకుంటున్నాం .  నాకు తెలిసినంత వరకు 25 సంవత్సరాల తర్వాత ఇలాంటి పరిస్థితి మనకు వచ్చింది.  ఈవిధంగా కేన్ ఎక్కువ వేసుకోవడం 25 సంవత్సరాల తర్వాత వచ్చింది. ఈ పరిస్థితి మళ్లీమళ్లీ వస్తుందని నేను అనుకోవడం లేదు.  నాన్ అగ్రిమెంటెడ్ కేను కూడా తీసుకోవడానికి

ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీల వారికి రూ. 9కోట్లు ఇచ్చాం . మార్క్‌ఫెడ్ ద్వారా కేన్‌ను కొనుగోలు చేయడానికి మూడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం, ముఖ్యంగా మెదక్ మరియు నిజామాబాదులలో పెట్టాం, బజారులో రూ. 650 ఉంటే మార్క్‌ఫెడ్ ద్వారా రూ. 750 లకు కొనుగోలు చేయించాం . ఈవిధంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ చెరకు రైతులను ఆదుకుంటున్నామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. వెంకట్రామిరెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, రైతులు షుగర్‌కేన్ ఎక్కువగా వేయడం వల్ల ఈవిధంగా జరిగిందని చెబుతున్నారు. ధర పెరిగింది కాబట్టి రైతులు ఆశతో వేసుకున్నారని చెప్పారు. వారితో నేను ఏకీభవించడం లేదు. Sugarcane వేసినట్లయితే రైతుకు ఎకరానికి రూ. 8 నుంచి 9వేల వరకు మిగులుతుంది. వరి వేసినా రూ. 9వేలు మిగులుతుంది. Gross income of the sugar is about Rs. 40,000/- ఎక్కువ మొత్తంలో వేసిన రైతులకు రూ. 30, 40 వేలు మిగులుతుంది కాబట్టి దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం షుగర్ కేన్ రైతులకు ఇన్సూరెన్స్ ఇచ్చి in the interest of the nation not only for the farmer alone ఆమేరకు మీరు డైరెక్ట్ చేయాలని కోరుతున్నాను. ఏదైతే పదివేల రూపాయలు ఇప్పిస్తామని చెప్పారో దాన్ని పెంచాలని కోరుతున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ, నిజాంబాదలో షుగర్‌కేన్ మిగిలిపోయిందని చెప్పారు, అదే గాకుండా రంగారెడ్డి ఇతర జిల్లాలలో కూడా మిగిలిపోయిందనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, వాస్తవానికి మెదక్, నిజామాబాదు జిల్లాలలో రైతులతో అగ్రిమెంటు చేసుకున్న గాయత్రీ షుగర్స్, ఇతర ఫ్యాక్టరీలు సకాలంలో క్రషింగ్ ప్రారంభించకపోవడం వల్ల చాలా సంక్షోభం నెలకొందనే అలిగేషన్ వుంది. ఇది ఆవిధంగా జరిగింది, దీనికి ఏమైనా చర్యలు తీసుకున్నారా? పర్మిట్స్‌కు సంబంధించి సిబ్బంది స్థాయిలో డబ్బులు తీసుకుని అవినీతికి పాల్పడుతూ కొందరికే ప్రిఫరెన్స్ ఇవ్వడం వల్ల వేరే వారికి అన్యాయం జరుగుతోందనే ఆరోపణ కూడా వుంది. మార్క్‌ఫెడ్ ద్వారా కేన్‌ను కొనుగోలు చేస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు. మీరు చేసింది నామమాత్రంగా వుంది కాబట్టి మార్క్‌ఫెడ్ ద్వారా షుగర్‌కేన్‌ను ఎక్కువ స్థాయిలో ఎందుకు కొనుగోలు చేయడానికి ప్రోత్సహించడం లేదు? దయచేసి మంత్రిగారు ఆన్సర్ చేయాలని కోరుతున్నాను.

SRI B. KAMALAKAR RAO : Mr. Chairman, through you I would like to know from the Minister whether the Government has got any perspective plan for advising sugarcane growers as to when to grow and when not to grow and to what extent it should be grown. As the Minister said this global scenario is very much warranted for our Government to take care of the illiterate farmers of the State to get them well educated as to when to go for sugarcane growing and to what extent.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, బయోగ్యాస్ ప్లాంటు ద్వారా ఎనర్జీ ప్రొడ్యూస్ చేయడానికి షుగర్‌కేన్‌ను వినియోగించడం వల్ల ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి అవకాశం వుందని నేను ఈ మధ్యన ఒక ఆర్టికల్ చదివాను. ఈవిధంగా వెయిట్ చేసి తగలబెట్టేదానికన్నా బయోగ్యాస్ ప్లాంటుకు షుగర్‌కేనును సప్లై చేస్తే డబ్బు వస్తుంది, రైతులు కూడా సుఖంగా వుంటారని అనుకుంటున్నాను, ఇది ఒక సలహా మాత్రమే.

శ్రీ జి. వెంకటరమణా రెడ్డి : రైతులు పండించిన షుగర్‌కేనుకు గిట్టుబాటు ధర లభించడం లేదనే ప్రశ్న గౌరవ సభ్యుల నుంచి వచ్చింది. చాలా మంది కాలబెట్టారని అన్నారు. ఈనాడు పెట్రోల్‌లో ఇథనాల్ మిక్స్

చేస్తున్నారు. షుగర్‌కేను ద్వారా వచ్చే మొలాసిస్ నుంచి ఆల్కాహాల్ తయార్‌చేసి, దాని నుంచి ఏదైతే ఇథనాల్‌ను వేరే దేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకుని బ్లెండ్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో దాని బ్లెండింగ్ పర్సేంటేజీ ఎక్కువ చేసే అవకాశం వుంది కాబట్టి దానికి ప్రత్యామ్నాయంగా అదనంగా డిస్టిల్లరీస్ ఏమైనా ఏర్పాటు చేసి ఇంటర్నేషనల్ మార్కెటు నుంచి కొనుగోలు చేయకుండా ఇక్కడే చేయడానికి ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

MR. CHAIRMAN : Already 20 minutes is over and we are still in the 1st question. If we continue at this rate it is very difficult to finish the listed questions. If you want I will post only one question per day. Will the House agree for this? There can never be satisfaction. The question is whether the Minister tried to answer to the extent possible. We have got many supplimentaries. 20 minutes is over still the Minister is on her legs to give final reply.

శ్రీ ఆర్ . సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పారు. ప్రక్కన వున్న మహారాష్ట్రలో క్రషింగ్ కాని చెరకకు సంబంధించి ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారంగా ఇస్తున్నారు. అక్కడ రుణాలు కూడా మాఫీ చేస్తున్నారు. (కం)
ఉ.10.20

అక్కడ ఉన్న వాళ్లు కూడా చేస్తున్నారు. ఇక్కడున్న వందలాది గ్రామాలలో రైతులు చెరుకు పంటను నానబెట్టుకున్నారు. రైతులకు చాలా ఆవేదన ఉంది. రాజకీయాలకు అతీతంగా 29 నాడు రైతులు ఢిల్లీకి పాదయాత్రలు చేద్దామని అనుకుంటున్నారు. ఇది చాలా సీరియస్ మ్యాటర్. ఇది ఎవరో ఆడిస్తున్నది కాదు. ప్రధాన మంత్రి గారిని కలిసి తమ ఆవేదన వెలిబుచ్చుకోవడం కోసం రైతులు వెళ్తున్నారు. దీనిని సీరియస్‌గా ఆలోచించాలి. పక్క రాష్ట్రాలు నష్టపరిహారం ఇస్తున్నారు. మన దగ్గర కూడా ఇవ్వాలని మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

డా.జె.గీతారెడ్డి: చెరుకు రైతులపై ఇన్ని ఉప ప్రశ్నలు వస్తాయని నేను అనుకోలేదు. ఇంత జటిలమైన సమస్యపై అందరికీ అవగాహన ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఇ.జి.ఎస్‌లో లేబర్ దొరకడం లేదని సత్యనారాయణ గారు అన్నారు. లేబర్ దొరకడం లేదని అందరికీ తెలుసు. జహీరాబాద్‌లో 12,500 టన్నులు చెరుకు మిగిలిపోయింది. దానికి వారికి పది వేల రూపాయల చొప్పున ఇస్తున్నారని ఇందాక నేను చెప్పడం జరిగింది. అది మహారాష్ట్ర ప్యాట్రనా లేక వేరే ప్యాట్రనా అనేది కాదు. మన స్వంత ప్యాట్రన్‌గా వారిని మేము పిలిపించి, ఒప్పించి పది వేల రూపాయలు ఇప్పిస్తున్నాము. దానితోబాటు అయిదు వేల రూపాయలు నిన్నటి నుండి ఇవ్వడం మొదలుపెట్టారు. తగ్గిందంతా వారు ఇస్తారు. ఇది గవర్నమెంట్ అఫ్ ఇండియా లెవల్‌లో ఉన్నటువంటి ప్రాబ్లమ్ కాబట్టి గౌరవసభ్యులు సత్యనారాయణ గారికి మరియు మిగతా సభ్యులకు తెలియజేసేదేమిటంటే, ఆ రైతులను రోడ్ల పడేసి, వాళ్ల చేత అజిటేషన్ చేయించి, డిల్లీ వరకూ ఎందుకు తీసుకెళ్లాలని అడుగుతున్నాను. ప్రభుత్వమే మొగ్గు పరిష్కారం చూపుతుందని అందరికీ తెలియజేస్తున్నాను. అలాగే సూసైడ్స్ గురించి చెబుతున్నారు. నాకు తెలిసినంతవరకూ ఆ జిల్లాలో రెండు మాత్రమే జరిగాయి. అది కూడా అప్పులు కట్టలేక బాధలతో సూసైడ్ చేసుకున్నారు. వారికి ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పించడం జరిగింది. డిస్ట్రిక్ట్ అఫీషియల్స్, ఆర్.డి.ఒను, కలెక్టర్‌ను కలిసి వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించారు. వారు పోవడం వల్ల మాకు

కూడా చాలా బాధ కలుగుతుంది. We don't want .any of our citizens to commit suicide. We don't want to bring them to that stage.

వెంకట్రామి రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేస్తూ, పది వేల రూపాయలు ఇప్పించాలని అన్నారు. దిలీప్ కుమార్ చెప్పినట్లు, వాళ్లు అలా చెయ్యడం వల్ల చాలా సమస్యలు మాకు వస్తున్నాయి. ఎందుకంటే, ఆ ఫ్యాక్టరీ లో పనులు ఏ సమయానికి స్టార్ట్ అవ్వాలో, ఆ సమయానికి స్టార్ట్ అవ్వలేదు. చాలా డిలే అయ్యింది. ఆ యాజమాన్యంతో మాట్లాడినప్పుడు వాళ్లు ఏమన్నారంటే, ఎక్విప్‌మెంట్ ఇచ్చేవాళ్లు మోసం చేసారు అందువల్ల డిలే అయ్యిందని చెబుతున్నారు. కాని, ఎక్కడెక్కడ మేము ఒప్పందం చేసుకున్నామో, ఆ చెరుకును తప్పకుండా క్రష్ చేయిస్తాము. వేరే ఫ్యాక్టరీలకు పంపిస్తాము. ఇతర జిల్లాలకు పంపిస్తామని చెప్పాము. నేను ఫిగర్స్ చదివి వినిపిస్తాను. We have only .left 14,048 lakhs of rupees. చాలా మీగర్ అమౌంట్ ఇది. దానికి కూడా కాంపెన్సేషన్ పే చెయ్యాలని నిన్న వాళ్లను పిలిచి ఆదేశాలివ్వడం జరిగింది. And the Commissioner,is going to send a note పర్మిట్స్ గురించి ఫ్రాడ్ జరుగుతుందని I don't know .which member has got this . Please bring it to my notice., if there is a specific case. .... అలాంటిదేమన్నా తెలిస్తే please bring it to my notice. జనరల్‌గా అలాంటే అలిగేషన్స్ వస్తే మనమేమి చెయ్యలేము. Any specific .case......... కమలాకర్ గారు మన సూచనను వాళ్లకు ఇవ్వాలని చెప్పారు. చెంగలరాయుడు గారు కూడా ఒక సూచన చేసారు. బయో మాస్ గురించి చెప్పారు. వెంకరమణా రెడ్డి గారు ఇథనాల్ గురించి సూచన ఇచ్చారు. Here I would like to state that the Government thinking is for revival of sugar factories..... నేను ముందు కూడా వారికి చెప్పడం జరిగింది. షుగర్ ఫ్యాక్టరీలను గవర్నమెంట్ రివైవ్ చేసింది. దానిని వాళ్లు నిలదొక్కుకున్నారు. ఎందుకంటే, షుగర్ ప్రైసెస్ పడుతుంటాయి, రెయిజ్ అవుతుంటాయి. . కాబట్టి వాళ్లు నిలదొక్కుకునేలా సస్టెయినబిలిటీ ఉండేలాగ, వాళ్లకు ఎప్పుడూ లేని విధంగా ఈ గవర్నమెంట్ ఎక్స్‌ప్యాన్షన్, కో జనరేషన్, మాడ్రనైజేషన్ ఈ ప్రభుత్వం చేస్తుందని మీకు తెలియజేస్తున్నాను. దానికి 2066 కోట్ల రూపాయలు గవర్నమెంట్ అఫ్ ఇండియా నుండి తెచ్చుకునే పరిస్థితిలో మేము ఉన్నాము. Government of Andhra Pradesh అన్నింటికీ, మొన్ననే గవర్నమెంట్ గ్యారెంటీ ఇచ్చింది. ఈ కో జనరేషన్‌లో బయోగాస్ కూడా యూజ్ చేస్తున్నాము. నిజంగా ఎన్నో ఉన్నాయి. We can make use of sugar in many ways. కో జనరేషన్ కి వెళ్తున్నాము. ఇథనాల్ గురించి, బయో ఫ్యూయిల్ గురించి ఆలోచిస్తున్నాము. ఈ ఎక్స్‌ప్యాన్షన్ మాడ్రనైజేషన్ జరిగిందంటే ఇవన్నీ మనం ఆలోచించగలుగుతాము. Now, suddenly ఒచెం ధరలు పెరుగుతున్నాయని నేను వింటున్నాను. ఇది . ట్రాన్సిషన్ ఫేజ్ అధ్యక్షా, ఈ పరిస్థితిని అధిగమించగ లుగుతాము. తప్పనిసరిగా, చెరుకు రైతుకు ఈ ప్రభుత్వం యొక్క అండదండలుంటాయని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. యాదవరెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు చాలా వివరంగా చెప్పారు. ఈ మధ్యన నేను చెరుకు రైతుల సమావేశంలో పార్టిసిపేట్ చెయ్యడం జరిగింది. అక్కడ వారందరూ కలిసి, యూనియన్ అగ్రికల్చర్ మినిస్టర్ గారికి రిప్రజెంట్ చేసారు. నాకేమి అభ్యంతరం లేదు. 85,90 లక్షల మెట్రిక్ టన్నుల షుగర్ ఆల్‌రెడీ గొడౌన్స్‌లో ఉంది. ఈ సంవత్సరం ప్రొడక్షన్ అఫ్ షుగర్, ఒక వేళ దీనిని తాకితే చాలా క్రైసెస్‌లో పడుతుంది. షుగర్ ప్రొడక్షన్ ఎట్లాగో ఉంటుంది కాబట్టి దీనిని ఎగుమతి చెయ్యడానికి యూనియన్ గవర్నమెంట్ నుండి ఒక నిర్ణయం తీసుకురావాలని ఒత్తిడి చేయడం జరిగింది. మన ప్రభుత్వం తరఫున, చెరుకు రైతుల అభ్యర్థనను యూనియన్ గవర్నమెంట్‌కు ఒక రిప్రజెంటేషన్ ఇస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. లేదంటే, ఒక డెలిగేషన్, ముఖ్యమంత్రి తరఫున మన చెరుకు రైతుల అభివృద్ధి కోసం వెళ్లి రిప్రజెంట్ చేస్తే బాగుంటుందని

నేను చెబుతున్నాను. అట్లాగే ఇథనాల్ గురించి మిత్రులు వెంకటరామి రెడ్డి గారు చెప్పారు. చాలా ప్రాంతాలలో ఈ ఇథనాల్ మిక్స్ చేసి వాడుతున్నారు. మన దగ్గర చాలా ఇథనాల్ ఉంది కాబట్టి దాని గురించి ప్రభుత్వం తరపున అభ్యర్థన వెళితే బాగుంటుందని నా సూచన.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, ఇవన్నీ మా ఆలోచనలో ఉన్నాయి. గవర్నమెంట్ అఫ్ ఇండియాకి చాలా రోజుల క్రితం మేము అభ్యర్థన చెయ్యడం జరిగింది. మా దగ్గర చెక్కర నిల్వ ఎక్కువ ఉంది కాబట్టి మేము అమ్మేస్తామని అనడానికి లేదు. వాళ్లు ఓ.కె అంటేనే మేము అమ్మగలుగుతాము. మనకు రైతుల సమస్యలున్నాయి. మా నిధులు కూడా మాకు లేకుండా పోతున్నాయి, కాబట్టి మాకు పర్మిషన్ ఇవ్వండని కోరడం జరిగింది. దానికి వారు పాజిటీవ్‌గా స్పందించారు. షుగర్ సప్లైస్ వారితో కూడ మనం ఇక్కడ మాట్లాడాము. శరత్ పవార్ గారితో కూడా మాట్లాడి ఆ పర్మిషన్ తెచ్చుకున్నామనే మాట మనవిచేస్తున్నాము. అంతే కాకుండా As far as Government of India's sugar policy is concerned షుగర్ గురించి ఆయనకు తెలిసినంత ఎవరికీ తెలియకపోవచ్చు. ఈ ప్రభుత్వం మీద ఎందుకు సానుభూతి ఉందంటే, రివైవల్ చేసాము కాబట్టి తప్పకుండా మీకు సహకరిస్తామని వారు చెప్పడం జరిగింది. గవర్నమెంట్ అఫ్ ఇండియా ఏమి చెప్పిందంటే, We will export .the sugar... ఎక్సపోర్ట్ బ్యాన్ లిఫ్ట్ చేసారు. మూడు, నాలుగు మాసాల నుండి ఎక్స్‌పోర్ట్ బ్యాన్ లిఫ్ట్ చేశారు. At the Government of India level , వాళ్లు 840 కోట్ల రూపాయలు శాంక్షన్ చెయ్యడం జరిగింది at the rate of almost Rs. 1400 per tone. ఎక్స్‌పోర్ట్ చేసుకోండి రా బాబు, మేము ఇస్తామని అన్ని అరేంజ్‌మెంట్స్ చేసాము. ఎక్స్‌పోర్ట్ చేసినా కూడా గిట్టుబాటుధర రావడం లేదని ఎక్స్‌పోర్ట్ చెయ్యడానికి రైతులు రెడీగా లేరు. It is not so simple .for shipment దానికి ఖర్చు భరించవలసి ఉంది రైతులు. కాబట్టి ఎక్స్‌పోర్ట్ చేసినా మనకు వచ్చే గిట్టుబాటు ధర లేదు. That is the current scenerio. The whole country is facing the same crisis. బ్రెజిల్ నుండి కూడా ఉంది. కాబట్టి ఇప్పుడు ఇథనాల్‌కి వెళ్తుంది for fuel, వారు అన్నట్లుగా it is a very good suggestion . వారికి ఇందాక చెప్పాను. We are all going in the same way. అదే దిశలో ఈ ప్రభుత్వం పయనిస్తుంది. మేము, ఎక్స్‌ప్యాన్షన్‌కి, మాడ్రనైజేషన్‌కి, కోజనరషన్‌కి వెళ్తున్నాము. So, we will take it up slowly so that ఈ చెరుకు రైతులకు ఇలాంటి సమస్యలు ఎప్పుడూ ఉత్పన్నం అవ్వొద్దని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని సభ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె.యాదవరెడ్డి: రైతులు ఇండివీడ్యువల్‌గా చెయ్యడం కష్టం. ప్రభుత్వం తరపున ఎక్స్‌పోర్ట్ చేస్తారా?

డా.జె. గీతారెడ్డి : ఎప్పుడూ గవర్నమెంటే చేస్తుంది. We will certainly examine అండి. We want to help sugar cane farmers..

ఉ.10.30

బాగా వర్షాలు పడ్డాయి, ధరలు బాగా పెరిగాయి, అందుకని 30 శాతం ఎక్కువ మంది వేసుకున్నారు. అంటే వాళ్లకి గిట్టుబాటు అవుతుందని వేసుకున్నారు. కాని ఈ సారి ఎక్కువ అయిపోయాయి సప్లయి, డిమాండ్ సమస్య వచ్చింది. సప్లయి ఎక్కువ వుంటే డిమాండ్ తగ్గుతుంది, డిమాండ్ కంటే సప్లయి తక్కువ వుంటే ధర మంచిగా వుంటుంది. It is a common business knowledge. whatever your suggestions are there, we will certainly carryout them.

## 21వ శతాబ్దపు గురుకుల విద్యాలయాలు

ప్రశ్న నెం . 63 (21)

శ్రీ గిడుగు రుద్రరాజు – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో 21వ శతాబ్దం గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ డి.శ్రీనివాస్):**

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో మూడు 21వ శతాబ్దం గురుకులాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడు 21వ శతాబ్దం గురుకులాలను కడప, అదిలాబాదు, శ్రీకాకుళం జిల్లాలలో ఏర్పాటు చేయడమవుతున్నది.

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి యువతకు పట్టణ ప్రాంతలలో ఉన్నటువంటి యువతలలో ఉన్న విద్యా ప్రమాణాలలో చాలా బేధం ఉన్న మాట వాస్తవమా? రూరల్ టాలెంట్ వాళ్లు చదువు అక్కడ పూర్తి చేసుకొని పట్టణాలలోకి వచ్చిన తరువాత వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో కాని కార్పొరేటు సంస్థలలో కాని ఇంటర్వ్యూలకు హాజరయ్యే పరిస్థితులలో తప్పనిసరిగా వాళ్లకు వున్నటువంటి స్కిల్స్, వీళ్లకు ఉన్నటువంటి స్కిల్సుకి చాలా తేడా వున్నది. ఆ తారతమ్యాలను రూపుమాపాలనే దృక్పధంతో రాష్ట్ర ప్రభుత్వం 21వ శతాబ్దపు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ ఆర్థిక, విద్యా తారతమ్యాలను రాను రాను కట్‌త్రోట్ కాంపిటీషన్ తీసుకొచ్చే సమాజం మీద చాలా ఉన్నతమైన ప్రమాణలు చూపెటటువంటి పరిస్థితి వుంది. దీనిని దృష్టిలోఉంచుకొని ప్రభుత్వం ఆర్థిక పరంగాఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి అనేక విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఇటీవల కాలంలో హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి పలు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడం కాని మెడికల్, బిట్సుఫిలానీ, ఐఐటి ఇటువంటి సంస్థలు తీసుకువచ్చినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. రాష్ట్రంలో మొత్తం ఎన్ని గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతోటి ప్రభుత్వం వున్నదని అడుగుతున్నాను. దీనికి సంబంధించిన అడ్మిషన్సు, గ్రామీణ విద్యాలయాల ఎంపిక ఏ విధంగా చేపడుతున్నారు? ఎంపికకు సంబంధించి పాలసీ ఉన్నదా? అదే విధంగా ప్రస్తుతం పనిచేస్తున్న గురుకుల విద్యాసంస్థలు, 21వ శతాబ్దం విద్యాసంస్థలు ఈ రెండింటికి ఏమైనా తేడా వున్నదా? ముఖ్యంగా గ్రామీణ బీద విద్యార్థులు ఈ గురుకుల పాఠశాలలో చదువుకొనే అవకాశం వుంటుందా? ప్రభుత్వం ఫీజలు వెసులుబాటు కల్పిస్తుందా? ముఖ్యంగా బిసి, ఎస్.సి., ఎస్.టి., విద్యార్థులకు ఫీజ్ రిఎంబర్సుమెంటుకు అవకాశాలు ఏమైనా వుంటాయా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, 21వ శతాబ్దం గురుకుల పాఠశాలల ఉపయోగం గ్రామీణ విద్యార్థులకు మాత్రం బాగా వున్నదని నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని దానియొక్క రిజల్ట్సు మీరు ఎనలైజ్ చేస్తే మ్యాథమ్యాటిక్స్ బాగా చేస్తున్నారు. ఇంగ్లీష్‌లో మాత్రం యధావిధంగా ఫైల్ అవుతున్నారు. దీనియొక్క ఫలితాలు ఇంగ్లీష్ ల్యాంగేజి సమస్య వల్ల ఎక్కువ కనబడడంలేదు. దానికి కారణం ఏమంటే ఇంటర్‌మీడియట్ లోపల మరియు ఎస్ఎస్‌సి వరకు చేసే టీచింగ్ చాలా పూర్‌గా వుండడంవల్ల జరుగుతున్నది. ఇంటర్‌మీడియట్, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ ఇంగ్లీష్ టీచింగ్‌ని స్ట్రెంథన్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటుందా? వాటిని కోఆర్డినేట్ చేస్తారా? దీనిలో 90 వేల రూపాయలు ఫీజ్ పెట్టారు. గ్రామీణ విద్యార్థుల కోసం అంటున్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలోని విద్యార్థులు 90 వేల రూపాయలు ఫీజ్ చెల్లించే పరిస్థితులలో లేరు. ఫీజ్ తగ్గించే ప్రపోజల్ మీరు ఆలోచిస్తున్నారా?

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ ఇంతకుముందు అనేక రకాల గురుకుల విద్యాలయాలు ఉన్నాయి. కళాశాలలు ఉన్నాయి. వాటియొక్క పనితీరు మనకు తెలుసు. ఎంత సేపటికి బాగా హుషారుగా ఉన్నవాళ్లను తీసుకొని వెళ్లి ఈ గురుకుల పాఠశాలల్లో, కాలేజిలలో చేర్పించి మంచి విద్యను ఇప్పిస్తున్నారు. గురుకుల విద్యాలయాల్లో 20, 30 శాతం ఫైల్ అయిన వాళ్లను, వీక్‌గా ఉన్నవాళ్లను సెలక్టు చేసే అందులో పెడితే మంచి ఫలితాలు వస్తాయి అని చెప్పి నేను రిక్వెస్టు చేస్తున్నాను. టీచర్సు అపాయింట్‌మెంట్సులో ఎట్లా చేయాలి? గురుకుల పాఠశాలలను ఏ విధంగా నడపాలి అనేటటువంటిది టీచర్ ఎంఎల్‌సిల అనుభవాలను తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా? మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు:అధ్యక్షా, ఈ 21వ శతాబ్దం గురుకుల విద్యాలయ సిబ్బందిని నియామకం ఏ ప్రాతిపదికన జరగబోతుంది? ఆచార్యా నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో విద్యాలయాలు స్థాపించే ఆలోచన ఏమైనా ఉన్నదా?

శ్రీ విలాపుబాలసుబ్రమణ్యం : అధ్యక్షా, గ్రామీణ పిల్లల కోసం గురుకుల విద్యాలయాలు పెట్టడం, మన విద్యావిధానంలో మొదటి నుంచి చూస్తూ పర్టిక్యులర్‌గా కొన్ని ప్రత్యేకమైన విద్యాలయాల మీద మనస్ఫూర్తిగా పెట్టడం తప్ప మొత్తం హైయ్యర్ ఎడ్యుకేషన్ వ్యవస్థను సుసంపన్నం చేయడం, పటిష్టం చేయడం అన్న పద్ధతి లేకుండా పోతుంది. అందువల్ల కొంతమందికి చాలా మంచి విద్యవస్తే రావచ్చు కాని, ఎక్కువ మంది హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు రాలేని పరిస్థితి ఉంది. దీనికి భిన్నంగా తమిళనాడులో ప్రభుత్వ డిగ్రీ కాలేజిలు చాలా పటిష్టం చేసినందున ఫలితాలు భిన్నంగా వచ్చాయి. ఈ రెండింటి మధ్య ఒక సమన్వయం ఉండేటట్లు చూడండి.

శ్రీ సిహెచ్.వరప్రసాద్: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషం . ప్రయివేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యా సంస్థలు మధ్య పోలిక 20, 30 సంవత్సరాలుగా పాఠశాల విద్యాశాఖ మంత్రిగారితో చెప్పడం జరుగుతోంది. మేము అందరం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని పైకి వచ్చిన వారమే. 20 సంవత్సరాలుగా చూస్తున్నాను సుమారు 100 గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి అక్కడ ఉన్న పాఠశాలల చదువును, అక్కడ నేర్చుకున్న విద్యను, ఎంతమంది మంచి విద్యాలయాలల్లో చదువుకొని మంచి సీట్లు పొందారు? రాకపోవడానికి కారణాలు ఏమిటి? కేవలం ప్రయివేటు విద్యాసంస్థల వారికి రావడానికి కారణాలు ఏమిటి? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండి బిల్డింగ్ వుండి, స్టాఫ్ వుండి రిజల్ట్సు రాకపోవడానికి కారణాలు ఏమిటి? ఈ విషయాలను పరిశీలించి ఆ కొద్దిపాటి అనుభవంతో మంత్రిగారిని నేను

సూటిగా ప్రశ్నిస్తున్నాను. రిజల్ట్సు ఓరియంటెడ్, ఆపర్ట్యునిటి ఓరియంటెడ్ వారికి మాత్రమే ఆపర్ట్యునిటీస్ వస్తున్నాయి ఎందుకంటే ఇవాళయి మాన్యుమెంట్ ఐఐటి, ఐఐఎం, దేశంలో ఉన్న 3 సంస్థలు 40 సంవత్సరాలుగా టాప్ ఇన్‌స్ట్యూట్‌గా చెప్పుకుంటున్నారు. ఏప్రయివేటు విద్యాసంస్థ దానిని డామినేట్ చేయలేకపోయింది. స్కూల్ ఎడ్యుకేషన్, జూనియర్ కాలేజి ఎడ్యుకేషన్ వచ్చేటప్పటికి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి నుంచి మంత్రిగారి వరకు వారి పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివించుకొనే పరిస్థితిలో లేరు. ప్రభుత్వం విద్యాసంస్థలను నడుపుతున్నది, మన విద్యాసంస్థల గురించి ప్రౌడ్‌ఫీల్ అయ్యే ఒక మాన్యుమెంటు ఎస్టాబ్లిష్‌మెంటు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నదా? అలాంటి ఆలోచన చేస్తున్నారా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.10.40

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, 20వ శతాబ్దపు విద్యాలయాలను మన రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నట్లు, అందులో ప్రత్యేకంగా శ్రీకాకుళం, ఆదిలాబాదు, కడప జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గారు చెప్పారు. మాకున్న అనుమానం, గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న విద్యాలయాలలో ఫ్యాకల్టీ సరిగ్గా లభించడం లేదు. మినిస్టరు గారు ఈ విద్యాలయాలను కేవలం నామ మాత్రంగానే ప్రారంభించారా? సరిగ్గా నిర్వహించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా?

రెండవది, ఫ్యాకల్టీని ఎక్కడ నుంచి తీసుకువద్దామనే ఆలోచన ఉంది?

మూడవది, బిసి,ఎస్‌సి,ఎస్‌టి విద్యార్థులను ఈ విద్యాలయాల్లో చేరిస్తే రీయింబర్సుమెంటు సౌకర్యం వారికి ఉంటుందా? మినిస్టరు గారు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాలరెడ్డి : అధ్యక్షా, ఈ గురుకుల విద్యాలయాల్లో రైతు బిడ్డలకు ఏమైనా స్పెషల్ కోటా ఎలొకేట్ చేస్తే బాగుంటుందని మినిస్టరు గారిని కోరుతున్నాను. బిఎస్‌సి అగ్రికల్చర్ వంటి వాటికి ఆయా సంస్థలలో ఇవ్వడం జరిగింది. కాబట్టి రైతు బిడ్డలకు ఇస్తే బాగుంటుందని నా కోరిక.

శ్రీ కె.ఆర్. అమోస్ : ఈ విద్యాలయాల విషయంలో ఒక క్లారిఫికేషన్. 3 విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారు సంతోషమే. కాని ఏదో ఒక ప్రాతిపదిక ఉండాలి కాబట్టి, స్టేట్‌లో ఉన్న పాపులేషన్ బేసిస్ ప్రకారం చేయాల్సివస్తే 5 చేయాలి. 42 శాతం తెలంగాణాకు, 42 శాతం ఆంధ్రకు, 17 శాతం రాయలసీమకు ఉన్నపుడు ప్రపోర్షన్ బేసిస్ మీద 3 చేస్తే, తక్కిన వాటి అవసరం తీర్చడానికి 5 చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. సుబ్బారెడ్డి : అధ్యక్షా..

MR. CHAIRMAN: I have allowed more number of persons because education is most important. I have given fifteen minutes for this question alone.

(INTERRUPTIONS FROM SRI P. SUBBA REDDY)

If it is so important for you, why you have not come up with the question? Even though this question was raised by Gidugu Radra Raju, I have allowed other Members to put their supplementaries.

శ్రీ పి. సుబ్బారెడ్డి : ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశ్యంతో ఇది తీసుకున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం పేద బడుగు వర్గాలకు ప్రభుత్వ కళాశాలలను ఒక పక్క మూసివేతకు గురి చేస్తూ, కొత్తగా వీటిని ప్రారంభించడంలో అర్థం ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.

جناب ایچ اے رحمان۔ چیرمین صاحب! آپ کے ذریعہ سے میں منتری صاحب سے پوچھنا چاہ رہا ہوں کہ کچھ کمیٹی میں Muslim Education کے لئے Higher Education backwardness کے لئے 21st Century Gurukul میں مسلمانوں کے لئے کچھ separate کر رہے ہیں کیا؟ Thank you Hon'ble Minister.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, 21 సెంచెరీ గురుకులాలను ప్రారంభించాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని, నిర్ణయాన్ని సభ్యులందరూ అభినందించడం హర్షనీయం. వాస్తవంగా ప్రభుత్వపరంగా 3 గురుకులాలను ప్రారంభించాలనే ఉద్దేశ్యం ఉన్నప్పటికీ దానికి అదనంగా యూనివర్సిటీల ద్వారా ఇంకో 9 క్లియర్ చేయడం జరిగింది. ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నంలో; కాకతీయ యూనివర్సిటీ వరంగల్‌లో; తెలుగు యూనివర్సిటీ శ్రీశైలంలో; ద్రవిడియన్ యూనివర్సిటీ కుప్పంలో; ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాదు, మహబూబునగరుకు సంబంధించి పెబ్బేరులో; తెలంగాణా యూనివర్సిటీ నిజామాబాదులో; వెంకటేశ్వరా యూనివర్సిటీ కండలేరు, నెల్లూరు జిల్లాలో; స్వామి రామానంద తీర్థ భూదాన్ పోచంపల్లి, నల్గొండ జిల్లాలో; అది కాకుండా జెఎన్‌టియు యూనివర్సిటీ అనంతపురంలో స్టార్టు చేయడం జరిగింది. నాగార్జున యూనివర్సిటీలో కూడా స్టార్టు చేస్తే బాగుంటుందని లక్ష్మణరావు గారు అడిగేరు. అది ప్రాసెస్‌లో ఉందని మనవి చేస్తున్నాను.

బేసిక్‌గా ప్రభుత్వ ఆలోచన ఎందుకు వచ్చిందంటే, ఈనాడున్న పరిస్థితుల దృష్ట్యా ఒక సందర్భంలో అసలు ఇంగ్లీషు అవసరం లేదని, వదిలేద్దామనే ఆలోచనకు ప్రభుత్వాలు వచ్చాయి. అది ఏ ప్రభుత్వమైనా కానివ్వండి. ఒక ఎమోషనల్ సెంటిమెంటుగా చేసినది అది. రాను రాను సైన్స్ అండ్ టెక్నాలజీ డెవలప్ అవుతూ, ఉద్యోగ అవకాశాలు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ పరం అయిపోయాయి. కంప్యూటర్‌తో ప్రతి ఒక్కటీ జరుగుతూ వుంటే ఈ పరిస్థితులలో ఈ రోజు యువకులకు ఉద్యోగాలు కల్పించే ఉద్దేశ్యంతో ఈ రోజు గమనిస్తున్నాము. విద్యార్థులను మనం చూస్తే, ప్రత్యేకంగా మన రాష్ట్రంలో ఏ యాజిటేషను అయినా, అది విద్యార్థులకు సంబంధించి అయినా, రాజకీయాలకు సంబంధించింది అయినా, ఏ పార్టీ అయినా విద్యార్థుల పార్టిసిపేషన్ మనకు కనబడటం లేదు. వాళ్లిపుడు కెరీర్ ఓరియెంటెడ్. They are worried about their career and their future. ఈ యొక్క పరిస్థితులలో ఏ రకమైన ఉద్యోగ అవకాశాలున్నాయో, వాటికి అనుగుణంగా కోర్సులను స్టార్టు చేయాలని, ప్రధానంగా రూరల్ ఏరియాలు, అర్బన్ ఏరియాలు అని చూస్తే, రూరల్ ఏరియాలలో చాలా గొప్ప టాలెంటు ఉంది. కాని చదువు చాలా వీక్‌గా ఉంది. విద్యార్థులకు చదువుకునే శక్తి లేదు. ఆలోచిస్తే, మన సభ్యులలో చాలామంది గ్రామీణ ప్రాంతాల నుంచి చదువుకుని వచ్చినవారే. రూరల్ ఏరియాలకు, చదువుకు సంబంధం లేదు. Intelligence has nothing to do with the person whether he is from urban area or from rural area. కనుక వీటినన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా ఈ రోజు ఐ.టి. రంగంలో జీతాలు చూస్తే లక్ష రూపాయలు తీసుకుంటున్నారు. కేవలం డిప్లమాలో చేరి ఒక సంవత్సరం ఉద్యోగం చేస్తే రూ.40 వేల నుంచి 50 వేలు డ్రా చేస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని, కేవలం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 22-23 సంవత్సరాల వారిని మండలాలలో ఐడెంటిఫై చేయడం జరుగుతోంది.

ఇందులో రెండు ప్రతిపాదనలు. ఒకటి టాలెంటును ఐడెంటిఫై చేయడం. టాలెంటు, ఇంటెలిజెన్సుతో బాటు ఒక పర్సంట్ ఈ రకంగాను, మరొక పర్సంట్ ఈక్వల్‌గా సోషల్ ఆబ్లిగేషన్‌గా, ఉదాహరణకు రిజర్వేషన్సు గాని, రూల్ ఆఫ్ రిజర్వేషను గాని. మైనారిటీలను ఎంకరేజ్ చేస్తూ రిజర్వేషన్సు ఇస్తున్నట్లు, అన్ని వర్గాలకు అవకాశం వచ్చే విధంగా చేయడం జరుగుతుంది. దీనికి ఫ్యాకల్టీని కూడా సేమ్ ప్రొసీజరులో రిక్రూట్ చేయడం జరుగుతుంది. అందరికీ రెసిడెన్స్ ప్రొవైడ్ చేయడం జరుగుతుంది. It will be a residential appointment. The faculty once recruited will be sent to I.I.I.T. for training for some time. వాళ్లు ట్రెయిన్ అయి వచ్చేక విద్యార్థులకు చదువు చెప్పే అర్హత వారికి ఉంటుంది. ఒక్కొక్క విద్యార్థి పైన రూ.90 వేలు, లక్షా 20 వేలు వరకూ సంవత్సరానికి ఖర్చు అవుతోంది. అయితే ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటే, దీనిలో బేసిక్‌గా, he should be a Graduate. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అని ఏం లేదు. రెగ్యులర్ బిఏ, బిఎస్‌సి, బికాం డిగ్రీ అయినా ఈ అవకాశం ఉంటుంది. బేసిక్‌గా ఒక సంవత్సరం కోర్సు ఉంటుంది. ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటే వారికి డిప్లొమా వస్తుంది దీనిలో. డిప్లమా పిజిడిఐటి వస్తుంది. ఇంజనీరింగు స్టూడెంట్సు ఉంటే, వారింకో సంవత్సరం పర్స్యూ చేస్తే, ఎంఎస్‌ఐటి డిగ్రీ వస్తుంది. If they would like to pursue further studies - మాస్టర్ డిగ్రీ చేసుకోవాలంటే, వాళ్లు ఇంకా రెండు సంవత్సరాలు పర్స్యూ చేయాల్సి ఉంటుంది. ఆలోచన చేస్తే ఇంత పెద్ద మొత్తం ఖర్చు వాస్తవంగా జరుగుతోంది. మొత్తం ఫ్యాకల్టీ గాని, ఆ తర్వాత కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గాని ప్రొవైడ్ చేస్తూ, కంప్యూటర్ గాని, ఆధునిక పరికరాలు గాని సప్లయి చేసి, నిపుణుల ద్వారా సైంటిఫిక్‌గా ట్రెయిన్ చేయాల్సిన అవసరం ఉంటుంది. నేను చెప్పింది, ఇన్‌క్లూడింగ్ బోర్డింగ్ ఛార్జెస్, లక్షా, లక్షా పది, లక్షా ఇరవై వేల వరకూ ఖర్చు కావచ్చు. ప్రభుత్వం ఒక నిర్ణయం చేసింది. ఆంధ్రాబ్యాంకు వారితో ఎంఐఎం అండర్‌స్టాండింగ్‌కి వచ్చింది. The Andhra Bank has entered into a Memorandum of Understanding with the Government. అగ్రిమెంటు అయ్యారు. సింపుల్ రేటాఫ్ ఇంట్రెస్టు పైన ఋణాలు ఇస్తారు. మా విశ్వాసం ఏమిటంటే, once if they successfully complete this course స్టెయిట్ ఎవే ఎంప్లాయిమెంటు దొరుకుతుంది.

ఉ.10.50

మేము దీనిని ఇన్ కన్‌సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ విత్ ది ఇండియన్ ఇండస్ట్రీ కూడా చేస్తున్నాము కాబట్టి ఇక్కడ వున్నపుడు వారు చేసుకుంటారు. ఎంప్లాయ్‌మెంట్ అవకాశాలు వున్నాయి కాబట్టి ఒకసారి వారు ఎంప్లాయ్డ్ అయిన తరువాత వారి శాలరీస్ నుంచి డిడక్ట్ చేసే విధంగా నిర్ణయం చేయడం జరిగింది. రైతుబిడ్డలకు అవకాశం ఇస్తే బాగుంటుందని అన్నారు. ప్రధానంగా ఇది మండలాల నుంచే చూజ్ చేస్తున్నాము కాబట్టి అక్కడ రైతుబిడ్డలే ఎక్కువగా వుంటారు కాబట్టి మండలాలలో వుండే బీద వారికి తెలివి వుండి, చదువుకునే అవకాశాలు లేని వారికి ఈ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో దీనిని మొదలు పెట్టడానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

మోహనరెడ్డి గారు ఏమన్నారంటే, ఆయన నా నియోజక వర్గంలోని ఒక గ్రామంలో టీచర్. ఆయన క్లాస్‌లో వుండే ఇంటెలిజెంట్ స్టూడెంట్ గురించి వర్రీ కాడు. వాడు ఎట్లాగూ చదువుకుంటాడు కాబట్టి. ఆయన మొద్దుల్లా వుండే వారి గురించే ఆలోచిస్తారు. ఇది ఒక ప్రధానమైన అంశం, టెక్నికల్ అంశం . ఇందులో పూర్తిగా మెరిట్ విద్యార్థులనే సెలక్ట్ చేస్తున్నాము కాబట్టి అవకాశాలు ఎట్లా వుంటాయి, వారి గురించి ఏమి చేయాలి అనేది ప్రభుత్వ పరిశీలనలో వుంటుంది. ఈ రోజు కొంతమంది వక్తలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో లేక

ప్రభుత్వ పరంగా వున్న విద్యాలయాలలో స్కూల్ లెవెల్‌లో కాని, ఇంటర్మీడియట్ లెవెల్‌లో కాని, గ్రాడ్యుయేట్స్ లెవెల్‌లో కాని, పిల్లలు చేరడం లేదు, అక్కడ సరియైన విద్యాభ్యాసం జరగడం లేదు, ప్రైవేటు సెక్టారుకు వెళుతున్నారని అన్నారు.

దానికి నేను జవాబు ఇచ్చే కంటే, టీచర్ ఎం.ఎల్.సి.లు ఇస్తే బాగుంటుంది, Because they know the reasons for this. ప్రభుత్వ పరంగా ఏమైనా లోపాలు వుంటే, yes, we are prepared to rectify them from the Government side. The Government is prepared to take action to rectify them. ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం, కమిట్‌మెంట్ ఏవుంటే, ఈ రోజు విద్యా ప్రమాణాలు పెంచాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతోంది కనుక దాంట్లో ఏమైనా వుంటే, మా తరపున జరగాల్సినవి ప్రభుత్వ పరంగా స్ట్రెంగ్దెన్ చేయడానికి సిద్ధంగా వున్నాము. అయితే మీ పరంగా మీరు చెయ్యవలసింది కూడా వుంది, నాణ్యత కలిగిన చదువు చెప్పడానికి మీ సహకారం అవసరం.

లెక్చరర్ల కమ్యూనిటీ కాని, టీచర్ల కమ్యూనిటీ కాని విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలి. వారికి ప్రభుత్వం సహకారం అందజేస్తోంది కాబట్టి, అందరూ సమిష్టిగా ఆ ఇంటర్మీడియట్ కాలేజ్ కాని, డిగ్రీ కాలేజ్ కాని, దానిని స్ట్రెంగ్దెన్ చేయడానికి సమిష్టిగా కృషి చేయడం చాలా అవసరం. దానికి తప్పకుండా టీచర్ ఎం.ఎల్.సి.లను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటాము.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఇతర దేశాలలో విద్యార్థులకు రుణాలను ఇస్తున్న మాట నిజమే కాని, గ్రేటర్ ఇంటరెస్ట్‌తో ఇస్తున్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల పరిస్థితులు మీకు తెలుసు కాబట్టి జీరో ఇంటరెస్ట్‌తో లోన్స్ ఇప్పించే ఆలోచన చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి.సుధాకర రెడ్డి : సర్, నేను అడిగినవి రెండు ప్రశ్నలు. గ్రామీణ ప్రాంతాలలో ఫాకల్టీ ఎక్కడ నుంచి లభిస్తుంది ? రెండోది, బిసి/ఎస్‌సి/ఎస్‌టి విద్యార్థుల సంబంధించినది, మంత్రి గారు రుణాల గురించి చెబుతున్నారు కాని, ప్రభుత్వ పక్షాన రీఎంబర్స్‌మెంట్ ఏమైనా జరుగుతుందా ? మీరేమన్నారు, టీచర్ ఎం.ఎల్.సి.లే సమాధానం చెప్పాలని అన్నారు. మేము సమాధానం చెబుతాము. మమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామని చెప్పారు. మేము అకౌంటబుల్. దానికి ఒక సమావేశం పెట్టండి. ఆ రకమైన అకౌంటబిలిటీకి మేము సిద్ధం. అదే విధంగా నాణ్యత కలిగిన విద్యార్థులు ఎవరైతే వున్నారో, వారికి ప్రభుత్వ పరంగా ఏమి చర్య తీసుకుంటారనే దానికి జవాబు చెప్పాలి. ఇతర దేశాలలో రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం వుంది. మన రాష్ట్రంలో కూడా అటువంటి సౌకర్యం వుంటుందా లేదా ?

శ్రీ వి.బాలసుబ్రహ్మణ్యం : సర్, అనేక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అనేక సబ్జక్ట్‌లకు సంబంధించి లెక్చరర్, టీచర్ పోస్టులు ఖాళీగా పెట్టి, గవర్నమెంట్ కాలేజీలలో ప్రమాణాలు లేవని చెబితే దానికర్థం ఏమిటి ?

శ్రీ డి.శ్రీనివాస్ : సర్, నేను ఒక విషయం చెబుతున్నాను. మీరు రెయిజ్ చేసిన క్వశ్చన్‌లో ప్రశ్నకు సంబంధంలేని అంశాలు 1, 2 వచ్చాయి కాబట్టి, దానికి సమిష్టి బాధ్యత వహించవలసిన అవసరం మీ పైనా, నా పైనా వుందని అన్నాను. దానికే అంత సుద్దులు చెబితే ఎట్లా? మేము మిమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి

తీసుకుంటున్నామా లేదా అనేది మీకు బాగా తెలుసు. కాబట్టి అందరమూ కలసి మంచి విద్య ఇవ్వడానికి కృషి చేద్దామని it is an invitation from my side to you. మీరు రీఎంబర్స్‌మెంట్ గురించి మాట్లాడారు. నార్మల్ కోర్సెస్ కోసం మనం ఇచ్చే స్కాలర్‌షిప్స్, it is very clear. మనం జనరల్‌గా మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాము. రెగ్యులర్‌గా ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాము. Here is an opportunity for the students, wherein their employment is assured.

ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ వుంది కాబట్టి ఈ విధంగా జరుగుతోంది. ఎంప్లాయ్‌మెంట్ దొరకకుండా వుండి వారు ఋణాలను ఎగ్గొట్టే పరిస్థితి వుంటే ప్రభుత్వం అప్పుడు ఆలోచిస్తుంది కాని, ఈ కోర్సులు బేసిక్‌గా ఎంప్లాయ్‌మెంట్ ఓరియంటేషన్ కలిగినవి కాబట్టి, ఖచ్చితంగా ఎంప్లాయ్‌మెంట్ వచ్చే విధంగా వుంది కాబట్టి వాటికి ఈ విధమైన సౌకర్యాన్ని ఇస్తునాము. లేకపోతే, .....

( శ్రీ ఎన్.శేషారెడ్డిచే అంతరాయం )

MR. CHAIRMAN: Why are you standing? Do you want to give reply to the House? Let the Minister complete his reply.

(INTERRUPTIONS)

When the Minister is giving reply, you cannot stand in the House for minutes together.

శ్రీ డి.శ్రీనివాస్ : ఇప్పుడు మనం ఒక విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది. ఎంప్లాయ్‌మెంట్ ఓరియంటెడ్‌గా వుండి ఖచ్చితంగా ఉద్యోగం వచ్చే అవకాశం లేకపోతే ఏ బ్యాంకూ ముందుకు వచ్చి లోన్ ఇవ్వదు. ఇంకొక విషయం, ఆంధ్రా బ్యాంకుకు గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చింది. అంటే దాని అర్థం ఏమిటి ? వారికి ఉద్యోగాలు దొరకకపోతే ఆ బాధ్యత ప్రభుత్వం మీద పడుతుందన్న మాటే కదా. ఉద్యోగాలు ఖచ్చితంగా వచ్చే అవకాశాలు కలుగజేసి సెలక్షన్స్ చేసినపుడు, మంచి బ్రహ్మాండమైన జీతాలు వచ్చేటపుడు వారు ఆ లోన్ రీపే చేయడం తప్పా ? తప్పేమీ లేదు కాబట్టి ఇది ఇస్యూయే కాదు. ఈ రీఎంబర్స్‌మెంట్ సమస్యే ఉత్పన్నం కాదు. రీఎంబర్స్‌మెంట్ సమస్య వచ్చినపుడు అది ప్రభుత్వమే భారం వహించవలసి వస్తుంది. The Government is giving guarantee to these loans.

( శ్రీ పి.సుధాకర రెడ్డి చే అంతరాయం )

MR. CHAIRMAN: What is this word-to-word dialogue? The Member sitting next to you is standing and pleading for a chance from the beginning. You have taken opportunity for three times. Don't you want to accommodate the other Member?

శ్రీ ఎన్.శేషారెడ్డి : అధ్యక్షా, గురుకుల విద్యాలయాల స్థాపన చాలా మంచిది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ సంస్థలను ప్రారంభించడం చాలా మంచిది. కాని ముఖ్యంగా నేను అమాత్యుల వారిని అడిగేది, సాఫ్ట్‌వేర్ స్కిల్స్ చాలా ఇంపార్టెంట్. సాఫ్ట్‌వేర్ స్కిల్స్ కోసం టీచర్లకు కూడా ట్రైనింగ్ ఇవ్వవలసిన బాధ్యత వుంది. ఈనాడు ప్రతి విద్యార్థికీ ఉద్యోగం వస్తుంది కాని వారికి వున్న మెయిన్ డ్రాబ్యాక్ఏమంటే సాఫ్ట్ వేర్ స్కిల్స్ లేకపోవడం. స్పోకెన్ ఇంగ్లీష్, గ్రూప్ డిస్కషన్స్ వంటి సాఫ్ట్ వేర్ స్కిల్స్‌లో ట్రైనింగ్ ఇంపార్టెంట్. ఈ సబ్జక్టులలో కనుక వారికి మంచి ట్రైనింగ్ ఇచ్చినట్లయితే వారు మన రాష్ట్ర స్థాయిలోనే కాదు, దేశ స్థాయిలో, ప్రపంచ వ్యాప్తంగా కూడా వారు ఇతర విదార్థులతో పోటీ పడతారు.

ఉ.11.00

శ్రీ సిహెచ్. వరప్రసాద్ :– ఒక ముఖ్యమైన విషయం మీ దృష్టికి తేవాలని అనుకొంటున్నా ను.

మిస్టర్ ఛైర్మన్ :– ముఖ్యమైన విషయమైతే, ఇంతకు ముందు మాట్లాడినప్పుడు ఎందుకు చెప్పలేదు?

శ్రీ సిహెచ్. వరప్రసాద్ :–అధ్యక్షా, మేము అంతా గ్రాడ్యుయేట్ కాన్స్టిట్యూయెన్సీల నుండి గెలిచి వచ్చాము. ఎంతో మంది నిరుద్యోగులు మాకు ఓటు, వేసి గెలిపించారు. పార్టీలకు సంబంధం లేకుండా, అటువంటి నిరుద్యోగులకు ఉపయోగపడే ఒక మంచి పని ప్రభుత్వం చేస్తోంది. కాబట్టి, దానికి సంబందించిన ఒక సూచన చేయాలన్నది నా ఉద్ధేశ్యం.

గురుకుల విద్యాలయాలు ఏవైతే చేస్తున్నారో, IIITలో వారు ట్రైనింగ్ తీసుకొన్న ఫ్యాకల్టీ, వారు చేయబోయే ఆ ట్రైనింగ్‌కి సబంధించి ఆల్‌రెడీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి, నిరుద్యోగులకు మనం ఇచ్చే ట్రైనింగ్, కొత్తగా హాస్టల్స్ కట్టి, వంద కోట్లు ఖర్చు చేసే ప్రస్తుతం కట్టే పరిస్థితుల కన్నా, జె.ఎన్.టి.యు ని బేస్‌గా తీసుకొని మనకు అవేలబుల్‌గా ఉన్న 200 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉన్న ఫ్యాకల్టీని తీసుకొంటే, మనం పెట్టే ఖర్చులో పదో వంతు పెడితే, కొన్ని వేల మంది నిరుద్యోగులను ట్రైయిన్ చేస్తే వారికి ఉపయోగ పడుతుంది. 50 రెట్లు విద్యార్థినీ విద్యార్థులకు వారు ట్రైనింగ్ ఇవ్వగలిగే స్థితిలో ఉన్నారు. ఆ దిశలో మంత్రిగార్ని ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో మంత్రిగారు వివరణ ఇస్తే సంతోషిస్తాను.

శ్రీ డి. శ్రీనివాస్ :–అధ్యక్షా, గౌరవ సభ్యులు, సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 20 percent of the curriculum దానికి సంబంధించే ఉంటుంది. ఈ కాన్సెప్ట్, కేవలం మండలాల్లోని చక్కని విద్యార్థులను ఐడెంటిఫై చేసి including rule of reservation వర్తించే విధంగా చేయాలన్న ఉద్దేశ్యంతో, రిమోట్ ఏరియా వారికి అందించాలన్నది నా అభిప్రాయం. అన్ని రెగ్యులర్ ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీల్లో ఈ రకమైన మార్పులని స్కిల్స్‌ని ప్రవేశపెట్టాలని పెడితే బాగుంటుందని అన్నారు. ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మొన్న జరిగిన వైస్ ఛాన్సిలర్స్ కాన్ఫరెన్స్‌లో కూడా నిర్ణయాలు తీసుకొన్నాము. రెగ్యులర్ కోర్సులతోబాటు, అడీషనల్‌గా స్పోకెన్ ఇంగ్లీష్ కానీయండి, సాఫ్ట్ వేర్ స్కిల్స్, వేరియస్ అథర్ కోర్సులు కూడా... ఈ రోజు పేటకైతే ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో, బేసిక్ ఎడ్యుకేషన్ గ్రాడ్యుయేషన్ అనేది for a person to be educated. నార్మల్‌గా ఎంప్లాయిమెంట్‌కి వెళ్లేప్పుడు అది ఉపయోగపడదు. అదనంగా కోర్సులు మేము రెగ్యులర్ పరిధిలో కొన్ని యాడ్ చేసి విద్యార్థులకు అవేలబుల్‌గా ఉండేట్లు చర్యలు తీసుకోవాలన్న ఉద్ధేశ్యంతో ఉన్నాము. అది ప్రభుత్వం పరిశీలనలో ఉంది. Very soon we will come out with a comprehensive scheme. కాంప్రెహెన్సీవ్ స్కీమ్ ద్వారా దాన్ని ప్రవేశ పెట్టే ప్రయత్నం చేస్తాము. ప్రభుత్వ ఆలోచనలొ ఖచ్చితంగా...గతంలో విద్య అనేది for sake of studying వెనకటికి వివాహానికి గాను పిల్లని ఇవ్వాలంటే.... మీ వాడు ఏమి చదువు కొన్నాడు అనే వారు. ఎందుకడిగే వారంటే, వారి ఉద్ధేశ్యం చదువు సంస్కారం కోసమనే కాదు. ఉద్యోగం వస్తుందన్న నమ్మకంతో.

మిస్టర్ ఛైర్మన్ :– మీ ఊళ్లొ స్కూల్ ఉందా అని కూడా అడిగేవారు.

శ్రీ డి. శ్రీనివాస్ :–ఇప్పుడు అది పోయి అన్ని ఉన్నాయి, కానీ ఉద్యోగాలు దొరకడం లేదు. ఇంతకాలం ఈ జనాభా పెరుగుదల విషయంలో ఆందోళన చెందేవారు. కానీ నేడు వెస్టన్ కంట్రీస్ యూరోపియన్స్ అంతా మనల్ని ద్వేషిస్తున్నారు. అంత గొప్ప జనాభా ఉంది. ఇంత అవేర్‌నెస్ వచ్చింది. గవర్నమెంట్ ఇంటర్వెన్షన్ లేకపోయినా ఏ దేశంలో చూసినా మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ మన దేశం వారే ఉన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఈ దేశంలో, ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ఎక్కువగా ఎంప్లాయిమెంట్ అవేర్‌నెస్ చాలా బాగా పెరిగింది. కనుక , దానికి అనుగుణంగా ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకొని, విద్యార్థులకు అన్ని దశల్లో అన్ని కళాశాలల్లో ఈ అవకాశాలు కల్పించే ప్రయత్నంలో లొ ఈ ప్రభుత్వం ఉందని మనవి చేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము -1)

MR. CHAIRMAN: All the remaining questions are deemed to have been answered.

Now, I will take Short Notice Question No.1.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు :–అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. క్వశ్చన్ అవర్ సమయాన్ని మంత్రులు తినేస్తున్నారు. మంత్రులే అరగంటకు పైగా మాట్లాడుతున్నారు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి :– ముఖ్యమైన ప్రశ్నలు చర్చకు రావడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ :– ఏమి చేయమంటారు. వీరభద్రరావు గారు వినండి. I have been telling that limitation must be there. మంత్రులుమాట్లాడితే చాలా సేపు మాట్లాడారని అంటున్నారు. మాట్లాడకపోతే పూర్తి సమాచారం ఇవ్వలేదంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు :– మంత్రులు ఎక్కువ సమయం తీసుకోవడం వల్ల సమయం అయిపోతోంది. మీరు క్వశ్చన్‌ని తగ్గిస్తే ఎట్లా.

MR. CHAIRMAN : Now, I have to make an important Announcement. .......

దాడి వీరభద్రరావు :– మీరు రూలింగ్ ఇవ్వాలి. దయచేసి మంత్రులు ఎక్కువ సమయాన్ని వాడుకొంటున్నారు. డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన కథలు చెపితే ఎట్లా.

MR. CHAIRMAN : I will look into it.

శ్రీ దాడి వీరభద్రరావు :– మీరు నాకు మైక్ ఇవ్వాలి. ఇదేమి అన్యాయం. ఇక్కడ నుండి వెళ్లిపో మంటే వెళ్లి పోతాము.

MR. CHAIRMAN : No. No.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు :- మీరు నాకు మైక్ ఇవ్వడం లేను. నేను కూర్చోను. క్వశ్చన్ అవర్ అన్నది సభ్యుల హక్కు.. దాని గురించి మాట్లాడాల్సిన అవకాశం ఇవ్వకుండా మా అవకాశాల్ని డిప్రైవ్ చేస్తున్నారు. ఈ సెషన్ అయ్యే వరకు ఇక్కడే నిలబడతాను. నేను మాట్లాడను. కూర్చోను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు :- నేను మాట్లాడను. కూర్చోను. Every time, I have to beg you.

MR. CHAIRMAN: You wanted several supplementaries. I have allowed you.

**ఉ.11.10**

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: సార్, చైర్‌ను ధిక్కరించటానికి కాదు ఆయన చెప్పేది. Being an Opposition Leader, when he rises, he is expected to be given opportunity.

MR.CHAIRMAN: I have already given mike.

శ్రీ దాడి వీరభద్ర రావు: సార్ లీడర్ ఆఫ్ ది హౌస్ కాని, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కాని మంత్రులు కాని మాట్లాడాలని ప్రయత్నించినప్పుడు మిగతా వారు కూర్చోవాలి. నేను మాట్లాడుతున్నప్పుడు మంత్రులు మాట్లాడడానికి ప్రయత్నించినప్పుడు విత్ డ్యూ రెస్పెక్ట్ నేను కూర్చుంటున్నాను. నన్ను లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా మీరు రికగ్నయిజ్ చేశారు. కాని ప్రాక్టికల్‌గా రికగ్నయిజ్ చేయటం లేదు. క్వశ్చనవర్‌లో ఎవరైతే సభ్యులు క్వశ్చన్స్ వేశారో ఇన్‌క్లూడింగ్ కాంగ్రెస్ పార్టీ మెంబర్స్....... ఆ పది ప్రశ్నలకు తప్పనిసరిగా ఆన్సర్స్ రావటానికి మీరు చర్యలు తీసుకోవాలి. అందుకు మంత్రులు కూడా సహకరించాలి. అసలే క్వశ్చన్స్ అనేవి ఎవరికి రావాలన్నది లాట్ తీస్తారు కాబట్టి అవి రావటమే కష్టం. వచ్చిన వాటికి కూడా సమాధానం చెప్పించకుండానే డీమ్డ్ టు హేవ్ బీన్ ఆన్సర్డ్ అంటే ఎలా? అలా కాకుండా మంత్రుల చేత సమాధానాలు బ్రీఫ్‌గా చెప్పించండి. మంత్రులు సమాధానాలు చెప్పేటప్పుడు అధికంగా మాట్లాడుతూఎక్సెస్ విషయాల గురించి, అనవసరమైన విషయాలు చెబుతూ సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అదే సభ్యులు తాము వేసిన ప్రశ్నకు సంబంధించి అదనపు క్వశ్చన్స్ వేస్తే టైం సరిపోదని, అలా వేయటానికి వీల్లేదని తమరు కట్ చేస్తున్నారు. మంత్రులందరూ అలా చేస్తున్నారని నేను చెప్పటం లేదు. కొందరు మంత్రులు టైం వేస్ట్ చేయకుండా చాలా చక్కగా సమాధానాలు చెబుతున్నారు. కాని కొందరు మంత్రులు అనవసరంగా మాట్లాడుతూ టైం వేస్ట్ చేస్తున్నారు. మంత్రులు అలా టైం వేస్ట్ చేయకుండా వున్నట్లయితే ఆ సమయంలో మరో ముగ్గురు, నలుగురు సభ్యులు ప్రశ్నలు వేయటానికి వీలవుతుంది. సభ్యులను మాట్లాడనివ్వకుండా మంత్రులే టైం వేస్ట్ చేస్తే ఎలాగండీ? కావాలంటే మంత్రులెంత సమయం తీసుకుంటున్నారో సభ్యులెంత సమయం తీసుకుంటున్నారన్న విషయాలు తెలుసుకోవటానికి మీరు రికార్డులు తీయించండి. టైం వేస్ట్ కావటం వల్ల కాంగ్రెస్ సభ్యులు కూడా అవకాశాలు కోల్పోతున్నారు.

(అంతరాయం )

SRI PUVVADA NAGESWARA RAO: My Appeal regarding Single Supplementary is that we have to sort it out. కొత్తలో కొన్ని ఇబ్బందులు సహజం. అందుకే సింగిల్ సప్లిమెంటరీలను అలౌ చేస్తే డీమ్డ్‌టు హేవ్ బీన్ ఆన్సర్డ్ అనే అవకాశం రాకుండా వుండేందుకు వీలుంటుంది. ఇలాంటి సమస్యలన్నీ సార్టవుట్ చేద్దాం. It is a bad practice. I don't think it is advisable.

MR.CHAIRMAN: It is not a bad practice. What had been followed here earlier and even today in the other House, we have been following here. Not only here, Even in the Lok Sabha and Rajya Sabha, the same practice is being followed. I am not adopting new procedure. You pointed out at the Ministers and the Ministers pointed out at you. Everybody wants time. Even after 11'O clock, the Question Hour is not getting completed. Everybody is worried. నేను చెబుతూనే వున్నాను. క్వశ్చన్ వేసినసిగ్నేటరీస్‌కే రెండు మూడు సప్లిమెంటరీలు అడగటానికి అవకాశముంటుంది. కాని సిగ్నేటరీస్‌కాని వారికి కూడా నాలుగైదు సప్లిమెంటరీలు ఇచ్చాను. ఎందుకంటే మీ నుండి అటువంటి డిమాండ్ వస్తుంటేనే ఇచ్చాను కదా?

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, విద్యారంగానికి సంబంధించి వాయిదా పడ్డ అతి ముఖ్యమైన ప్రశ్నలకు సంబంధించి తరవాత ఎప్పుడైనా అరగంట చర్చ అయినా చేపట్టేలా చర్య తీసుకోండి. మేం ఎన్నికైన విద్యారంగానికి సంబంధించి మా మీద ఆశలు పెట్టుకున్న వారికి మేం కనీసం జస్టిఫికేషన్ అయినా చెయ్యాలి కదా?

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః ఛైర్మన్ సర్, ఈ సభను నడిపించే విషయానికి సంబంధించి కొన్ని ప్రత్యేక సాంప్రదాయాలున్నాయి. చట్టానికి లోబడి నడిపే సభ ఇది. అలా నడిపే సందర్భాలలో మీకు పరిపూర్ణమైన స్వేచ్ఛ, హక్కు వుంది. పోతేగౌరవ ప్రతిపక్షనాయకులు మిత్రులు దాడి వీరభద్ర రావు గారు చట్టసభల గురించి బాగా తెలిసిన వారు. గతంలో కొంత కాలం మంత్రిగా కూడా పని చేశారు. మంత్రుల గురించి ఆయన అలాంటి వ్యాఖ్యలు చేయటం దురదృష్టకరం. ఆన్సర్ చేయవలసిన మంత్రులు ఇక్కడ వున్నా లేకపోయినా ఇక్కడ మంత్రులుందరికీ కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ వుంటుందన్న విషయాన్ని గౌరవ ప్రతిపక్ష నాయకుల దృష్టికి తీసుకొస్తున్నాను.

(అంతరాయం )

వారేమీ కొత్తగా వచ్చిన సభ్యులు కాదు. చట్టసభల్లో సభ్యునిగా, మంత్రిగాబాగా అనుభవమున్న వ్యక్తి ఆయన. అపొజిషన్ లీడర్‌గా వున్న ఆయనకు మీరు పెద్ద మనసుతో సాంప్రదాయాలు పక్కన పెట్టి మాట్లాడటానికి మైకు ఇచ్చినప్పుడు నేను మాట్లాడను, నేను కూర్చోను, నేను నిలబడే వుంటాను అని మాట్లాడటం ఒక బాధ్యతాయుతమైన పదవిలో వున్న ఆయనకు సమంజసం కాదని నేను మనవిచేస్తున్నాను.

(అంతరాయం )

పెద్దలు చుక్కా రామయ్య గారు విద్యా రంగానికి సంబంధించి, విద్యా ప్రమాణాలను మెరుగుపరచటాన్ని గురించి, యువతరం ఆ అవకాశాలను అందుకోపటం గురించి ఒక చక్కని ప్రశ్న వేస్తే దానికి సమాధానం చెప్పేటప్పుడు మంత్రులు వాటికి సంబంధించి ముందు, వెనక కూడా చెప్పాల్సివస్తుంది. ఆ చర్చలో భాగంగా మంత్రి గారు పూర్వకాలంలో ఒక వ్యక్తికి పిల్లనిచ్చేముందు ఏం చదివారని ప్రశ్నించేవారన్న విషయాన్ని ప్రస్తావించినప్పుడు తమరు జోక్యం చేసుకొని మీ ఊళ్లో స్కూలుందా అని కూడా

ప్రశ్నించేవారని గుర్తు చేశారు. ఒక ప్రశ్నకు కాని ఒక చర్చకు కాని మంత్రులు సమాధానం చెప్పేటప్పుడు అనేక విషయాలను ప్రస్తావించవలసివస్తుంది. అది రిలవెంట్ అయినా ఇర్రిలవెంట్ అయినా ప్రస్తావించటంలో తప్పు లేదు. అది సహజం కూడా కాని మంత్రులు అలాంటి విషయాలు చెప్పి సభ్యుల సమయాన్ని హరిస్తున్నారని గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్‌చేశారు.)

ఉ.11.20

MR. CHAIRMAN: Now, I have to make an Announcement.

## ప్రకటన

## ఎం.ఎల్.సి.లకు రాజాజీ ఇన్‌స్టిట్యూట్ వారిచే ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి

I am to announce to the House that an Orientation Programme to the Members of the Legislative Council to be organised by Rajaji International Institute of Public Affairs & Administration, Hyderabad will be held at 04.00 PM today, the ie., 26.07.2007 in the Central Hall (Old Assembly Buildings), Hyderabad.

All the Members are therefore, requested to attend the programme positively.

Now, Tea break for ten minutes.

(The House then adjourned at 11.22 AM)

(The House reassembled at 12-02 pm with Hon'ble Chairman in the Chair)

శ్రీ డి.రాంరెడ్డిః అధ్యక్షా, మేం ఒక సమస్య గురించి అడిగితే, మీరు ప్రశ్నోత్తరాలకు వెళ్లారు.

మిస్టర్ ఛైర్మన్ః రాంరెడ్డిగారూ, నేను మీకు చెప్పాను కదా. Tomorrow it will come. మీరు నోటీసు ఇంతకు ముందే ఇచ్చారు.

శ్రీమతి పి.సబితారెడ్డిః అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఇవ్వాలంటే సభ్యులందరికీ ఆ స్టేట్‌మెంట్ సర్క్యులేట్ చేయవలసిన అవసరముంది. కావున మీరు అనుమతిస్తే రేపు స్టేట్‌మెంట్ సర్క్యులేట్ చేసి సభలో ప్రకటన చేస్తాను.

MR.CHAIRMAN: You are permitted.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో పేదవారికి సక్రమంగా వైద్యం అందడంలేదని, డాక్టర్లు తక్కువగా ఉన్నారని గౌరవసభ్యులు డా.రాయపాటి శ్రీనివాస్‌గారు ప్రశ్న అడిగారు. గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తొమ్మిది సూపర్ స్పెషాలిటీస్‌తోబాటు 32 శాఖలతో 1177 పడకలతో గుంటూరు మెడికల్ కళాశాలకు బోధనాసుపత్రిగా ఉంది. ప్రతి రోజు ఈ ఆసుపత్రిలో 1100 నుంచి 1500 వరకు బయటి రోగులు చికిత్స పొందుతుంటారు. ఈ ఆసుపత్రిలో పడకల ఆక్యుపెన్సీ రేటు 101.8 శాతంగా ఉంది. ఈ ఆసుపత్రిలో 2006వ సంవత్సరంలో ఔట్ పేషెంట్స్ 409050 అయితే ఈ సంవత్సరం గడచిన ఆరు నెలలుగా 149326 మందికి చికిత్స అందించడం జరిగింది. అలాగే ఇన్‌పేషెంట్స్‌గా 2006వ సంవత్సరంలో 51354 మంది, ఈ సంవత్సరం గడచిన ఆరు నెలలుగా 19539 మంచి చికిత్స పొందారు. సర్జరీల విషయానికొస్తే పెద్ద శస్త్ర చికిత్సలు 2006వ సంవత్సరంలో 7141 జరగగా, ఈ సంవత్సరం జూన్ నెలాఖరువరకు 5685 సర్జరీలు జరిగాయి. చి న్న శస్త్ర చికిత్సలు 2006వ సంవత్సరంలో 3890 జరగగా, ఈ సంవత్సరం జూన్ నెలాఖరువరకు 2430 శస్త్ర చికిత్సలు జరిగాయి. అదే విధంగా సుపర్ స్పెషాలిటీ సర్జరీలలో న్యూరో సర్జరీలు గత సంవత్సరం 279 జరిగితే, ఈ సంవత్సరం మొదటి ఆరు నెలలో 156 శస్త్ర చికిత్సలు జరిగాయి. ఈ విధంగా అన్ని సర్జరీలు ఎక్కువగా జరుగుతున్నాయి.

ఈ ఆసుపత్రి అన్ని స్పెషాలిటీలో కూడా అందరూ పనిచేస్తున్నారు. ఈ ఆసుపత్రి అన్ని స్పెషాలిటీలలో ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్‌లకు రెఫరెన్ సర్వీసును, చికిత్సను అందిస్తుంది. అన్ని స్పెషాలిటీలలో రోగుల సంరక్షణకు అర్హులైన తగినంత మంది సిబ్బంది ఉన్నారు. పదవీ విరమణ లేదా బదిలీలవల్ల ఏర్పడే ఖాళీలను ఇతర బోధనా సంస్థలనుండి పోస్టు చేయడంద్వారా భర్తీ చేయడం అవుతున్నది. పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీ అర్హత పొందిన తర్వాత బోధనేతర విభాగం నుండి డాక్టర్లను నియమించడమవుతున్నది. గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్పెషాలిటీ డాక్టర్లు లేని కారణంగా పేద రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పడం వాస్తవం కాదు.

డా.రాయపాటి శ్రీనివాస్ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం కొంతవరకు వాస్తవమే. కానీ గతంలో గుంటూరు జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే one of the prestigious hospitalsగా పేరు ప్రఖ్యాతులు

పొందింది. కానీ గత కొంత కాలంగా డీగ్రేడ్ అవుతూ వస్తున్నది. ఈ ఆసుపత్రికి గుంటూరు జిల్లాతోబాటుగా పక్కనున్న ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి ఇప్పటికి కూడా రోగులు ఎక్కువగా వస్తుంటారు. గుంటూరు జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజీకి అనుబంధమై ఉన్నది. దీనిలో వివిధ కారణాలవలన డాక్టర్ల పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా సూపర్ స్పెషాలిటీకి సంబంధించి కూడా విభాగాలు పెట్టారు. కానీ వాటిలో కావలసినంత సిబ్బందిని పోస్ట్ చేయలేదు. ఉదాహరణకు కార్డియాలజీ విభాగాన్ని తీసుకుంటే ఆ విభాగంలో కార్డియాలజీలో డీఎం పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వారు అందుబాటులో లేనటువంటి పరిస్థితి అక్కడుంది. ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గారు గత రెండు సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల ఎక్కువ కాలం సెలవులో ఉండడం, అంతకు ముందు కూడా గత ఏడెనిమిది సంవత్సరాలుగా రెగ్యులర్ సూపరింటెండెంట్ లేనటువంటి పరిస్థితి ఉంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డిస్పోజల్‌లో 35 మంది డాక్టర్ల పోస్టులుంటాయి. ఎమర్జెన్సీ కేసులు చూసే క్యాజువాలిటీ విభాగంలో ప్రతి ఎనిమిద గంటలకు ఒక డాక్టరు ఉంటారు. క్యాజువాలిటీ విభాగంలో ఒక డాక్టరుకు అదనంగా మరొక డాక్టరును నియమించినట్లయితే వారు విధులు సక్రమంగా నిర్వహించి రోగులకు సరైన చికిత్స అందించడానికి వీలవుతుంది.

అదీ గాక గుంటూరు జనరల్ ఆసుపత్రిలో కొత్తగా మిలీనియం బ్లాకు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హర్షిస్తున్నాను. ఆ బ్లాకు నిర్మాణంకోసం ప్రవాసాంధ్రులు 5 కోట్ల రూపాయలు విరాళంగా ఇస్తామన్నారు. ప్రభుత్వం కూడా 5 కోట్ల రూపాయలు ఇస్తుంది. మిలీనియం బ్లాకు నిర్మించినా కూడా కొంత కాలంగా ఐసీయూ క్రిటికల్ ట్రామా కేర్ సెంటర్‌కు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రులలో ఐసీయూ నడుస్తుంది. అది గాక నియో నాటల్ అనగా చిన్న పిల్లలకు సంబంధించిన ఐసీయూ కూడా నడుస్తున్నది. కానీ ఈ యూనిట్లకు సంబంధించి రెగ్యులర్ డాక్టర్ల పోస్టులు ఇంతవరకు మంజూరు చేయలేదు. వివిధ పీజీ డిగ్రీ ఉన్నవారు ఉదాహరణకు ఎండీ గైనకాలజీ డిగ్రీ ఉన్నవారు ఫిజియాలజీ డిపార్టుమెంటులో ట్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఆఫ్తాల్మాలజీలో ఎంఎస్ డిగ్రీ ఉన్నవారు పాథాలజీ డిపార్టుమెంట్‌లో ట్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడు నాన్‌క్లినికల్ సబ్జెక్టుల్లో ట్యూటర్‌గా చేయాలంటే ఎంబీబీఎస్ డిగ్రీ ఉన్నవారు ఎవరైనా ఆ పని చేయవచ్చు.

కం .

మ.12.10/ఎస్‌డిపి/కేఆర్‌ఆర్
(డా.రాయపాటి శ్రీనివాస్ కం )

అదే విధంగా డా.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కొంత అడిషనల్ ఎక్విప్‌మెంట్ గుంటూరు జనరల్ ఆసుపత్రికి అలాట్ అయింది. అయితే ఏమిటంటే, బయో మెడికల్ సర్వీస్ ఇంజనీరు అనే పోస్టు చాలా **essential** ఇటువంటి పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో. ఆ పోస్టు లేకపోతే ఏ మాత్రం చిన్న టెక్నికల్ రిపేర్ వచ్చినా దాన్ని పక్కన పడేసే పరిస్థితి నిత్యం జరుగుతున్నదే. రాష్ట్రం మొత్తం మీద రీజనల్ క్యాన్సర్ హాస్పిటల్ ఒక్క హైదరాబాద్‌లోనే ఉంది. అదే విధంగా రీజనల్ ఆప్తమాలజీ హాస్పిటల్ కూడా ఒక్క హైదరాబాద్‌లోనే ఉంది. ఇప్పటి వరకు గుంటూరు జిల్లా మంగళగిరి వద్ద ఉన్న టి.బి. హాస్పిటల్‌లో ఖాళీ స్థలం ఉంది. కాబట్టి ఆంధ్రప్రాంత పేద రోగుల అవసరాల కొరకు ఆ స్థలంలో రీజనల్ క్యాన్సర్ హాస్పిటల్, రీజనల్ ఆప్తమాలజి హాస్పిటల్ నెలకొల్పితే బాగుంటుంది. డా.రాజశేఖర్ రెడ్డిగారు వైద్య పరంగా అనేక సౌకర్యాలు కలుగచేయడానికి విశేష కృషి చేస్తున్నారు. ఛీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ విషయాన్ని గతంతో పోలిస్తే చాలా ఎక్కువగా ఇస్తున్నట్లు రెవిన్యూ మినిస్టర్‌గారు ఇటీవలనే సభ ద్వారా మనందరి ముందు సమాచారం ఉంచడం జరిగింది. ఈ విధంగా సౌకర్యాలు కలుగ చేస్తున్న పరిస్థితుల్లో, గుంటూరు జనరల్ ఆసుపత్రి నిర్వహణలో ఉన్న లొసుగుల తొలగింపు గురించి గౌ.మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో చర్చించి, ఖాళీగా ఉన్న పోస్టుల్ని భర్తీ చేసి, గుంటూరు జిల్లా ఆసుపత్రిని పూర్వ స్థితికి తీసుకుని రావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం సమగ్రంగా లేదు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంటు విశాఖపట్టణం నుండి వచ్చారు. ఆయన ఆసుపత్రి మీద ఆసక్తి చూపించడం లేదు. గత మూడు, నాలుగు నెలల కాలంలో ఎక్కువ కాలం ఆయన విశాఖపట్నంలోనే గడిపిన విషయం వాస్తవమా కాదా మంత్రిగారు చెప్పాలి. రెండవది, స్పెషాల్టీ వార్డులు అయిన కార్డియాలజి, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడం లేదు. దాని ప్రభావం గుంటూరు మెడికల్ కాలేజ్ మీద పడింది. ఈ సంవత్సరం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు 150 సీట్లను రద్దు చేయాలని భావిస్తున్న విషయం వాస్తవమా కాదా కూడా మంత్రిగారు చెప్పాలి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఒక్క గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రే కాదు , రాష్ట్రంలోని చాలా హాస్పిటల్లో ఈ పరిస్థితి ఉంది. అనేక ఆసుపత్రుల్లో డాక్టర్ల, నర్సుల కొరత ఉంది. ఉన్న డాక్టర్లు, నర్సులు కూడా లాంగ్ లీవ్ పెట్టి గైర్హాజరవుతున్నారు. అసలు రాష్ట్రంలో ఉన్న డాక్టర్ల సంఖ్య ఎంత, వారిలో ఎంత మంది లాంగ్ లీవ్‌లో ఉన్నారు? లాంగ్ లీవ్‌లో ఉంటున్న వారి మీద ఎటువంటి చర్య తీసుకుంటున్నారు? డాక్టర్లు, నర్సులు ఈ విధంగా లాంగ్ లీవ్‌లో ఉండటం వల్ల పేద రోగులు కార్పొరేట్ హాస్పిటల్స్‌కు వెళ్లవలసి వస్తోంది. దాని వల్ల ఆర్థికంగా కుంగిపోతున్నారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, పేద రోగుల ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వానికి అత్యధిక శ్రద్ధ ఉంది. డా.రాజశేఖర్‌రెడ్డిగారు వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి అధిక నిధులు కేటాయించి, ఖర్చు పెడుతున్నారు. గౌరవ సభ్యులు రాయపాటి శ్రీనివాస్‌గారు, లక్ష్మణరావుగారు మాట్లాడుతూ గుంటూరు హాస్పిటల్ సూపరింటెండెంట్ గురించి చెప్పారు. వారు చెప్పిన దాంట్లో వాస్తవం ఉంది. నేను మంత్రి కాగానే ఆ విషయం నా దృష్టికి కూడా వచ్చింది. అతను ఒక రోజు పనిచేస్తే, రెండు నెలలు చేయడం లేదు. లాంగ్ లీవ్‌లో ఉంటున్నట్లు మా దృష్టికి రావడం జరిగింది. దానిపైన చర్యలు తీసుకుంటున్నాము.

అదే విధంగా బయో మెడికల్ ఇంజనీరు పోస్టు లేదన్నారు. దాన్ని కంపల్సరీగా క్రియేట్ చేస్తాము. కార్డియాలజీ విభాగంలో ప్రస్తుతం ఒక అసోసియేట్ ప్రొఫెసర్ పనిచేస్తున్నారు. క్యాజువాల్టీ విభాగంలో 28 మందికి గాను 19 మంది పనిచేస్తున్నారు. 9 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కార్డియాలజీ విభాగంలోని ఖాళీల గురించి రాయపాటి శ్రీనివాస్‌గారు చెప్పారు. ఈ విభాగంలో 72 పోస్టులకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తే, కేవలం రెండు అప్లికేషన్స్ మాత్రమే వచ్చాయి. డాక్టర్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. క్వాలిఫైడ్ డాక్టర్స్ ప్రభుత్వ సర్వీసులో చేరే విధంగా ప్రోత్సహించడానికి గాను 2006 సంవత్సరం నుండి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో బోధనా సిబ్బందికి యు.జి.సి. వేతనాలు ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా సర్వీసులో ఉన్న వైద్యులు పి.జి. కోర్సులు చేసేందుకు గాను నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30 నుండి 50 శాతం వరకు సీట్లు కేటాయించడం జరుగుతోంది. అర్హత పొందిన వైద్యులు ఖచ్చితంగా ప్రభుత్వంలో పని చేయాలని, లేనిచో ఇట్టి వారిపై రూ. 20 లక్షలు పెనాల్టీ విధించాలని ఒక రూల్ కూడా పెట్టడం జరిగింది. ఎందుకంటే మన దగ్గర చదువుకుని, చాలా మంది డాక్టర్లు విదేశాలకు వెళ్లిపోతున్నారు. వివిధ స్పెషాలిటీ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్ని రెగ్యులర్ ప్రాతిపదిక మీద భర్తీ చేయడం జరుగుతోంది. రూరల్ ఏరియాల్లో మూడు సంవత్సరాలు, ట్రైబల్ ఏరియాలో రెండు సంవత్సరాలు పని చేసిన వారికి ఇన్ సర్వీసు క్యాండిడేట్స్‌గా పి.జి. సీట్లల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నాము. 2005-06 సంవత్సరంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడమయింది. 800 పోస్టుల భర్తీకి గాను అడ్వర్టైజ్‌మెంట్ ఇస్తే, 451 మంది అప్లికేషన్స్ పెట్టుకున్నారు, అందులో 150 మంది మాత్రమే చేరారు. ఈ విధంగా డాక్టర్ల కొరత బేసిక్‌గా ఉంది. ఎంత ఎంకరేజ్ చేసినా డాక్టర్లు రావడం కష్టంగా ఉంది. అది అందరికీ తెలిసిన విషయమే. ఈ కొరత ఇప్పుడు ఏర్పడింది కాదు. అనేక సంవత్సరాల నుండి వస్తూ ఉంది. ఈ సమస్యను మరి ఎందుకు వదిలివేశారో నాకయితే అర్థం కాలేదు. నేను వచ్చి మూడు నెలలు అయింది. ఈ మూడు నెలల్లో అనేక రివ్యూ మీటింగులు పెట్టి, స్ట్రీమ్‌లైన్ చేయడానికి నూటికి నూరు శాతం నేను కృషి చేస్తున్నాను. అందులో భాగంగానే 29వ తేదీన నేను గుంటూరు మెడికల్ కాలేజ్ వెళ్లుతున్నాను. అప్పుడు స్థానిక శాసనసభ్యులందరూ ఆ మీటింగ్‌లో పాల్గొని, అక్కడి సమస్యల్ని తెలుసుకుని వాటిని సరిదిద్దడానికి సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఏ ఒక్క సభ్యుడికో చెందిన సమస్య కాదు. ఇక్కడ కాంగ్రెస్ అని కాదు, సిపిఐ అని కాదు, బిజెపి అని కాదు. ఏయే ఆసుపత్రుల్లో, ఏయే మెడికల్ కాలేజీల్లో ఏయే లోపాలు ఉన్నాయో తెలుసుకుని దిద్దుబాటుకు తగిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. కాబట్టి అందరూ శ్రద్ధ తీసుకుని, తలా ఒక చేయి వేసి, ముందుకు వస్తే బాగుంటుంది. హాస్పిటల్స్ ఇంప్రూవ్‌మెంట్ దిశగా మీరు ఇచ్చే సూచనల్ని తీసుకోవడానికి, వాటిని ఆచరించడానికి మేము సంసిద్ధంగా ఉన్నాము.

మ . 12 . 20

SRI M. MANIK RAO: In Tandoor there is hundred-bedded hospital that is border of Andhra Pradesh and next to Karnataka. And this hospital is also facing lot of hardships due to non-availability of doctors. The Government should seriously think about this problem. The poor people are suffering and all of them cannot come to Hyderabad for taking treatment. In order to overcome the shortage of doctors in the

whole state, why can't the Government put a condition that before awarding the degree in medicine, the doctors should necessarily work in the Government Hospitals? Keeping the majority of poor people in view, the Government should take a policy decision in the matter.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, ఇది డిస్ట్రిక్ట్ ఏరియా 100 పడకల హాస్పిటల్. ఇది సెపరేట్ క్వశ్చన్ వేయాలి. అయినప్పటికీ నేను దీనిని ఎపివిపిపికి సంబంధించి మినిస్టరుగారి దృష్టికి తీసుకుని వెళ్లి సరిచేయడానికి ప్రయత్నం చేస్తాను.

డా. ఆర్. శ్రీనివాస్ః అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రి డా. వైస్ రాజశేఖర రెడ్డిగారు చేస్తున్నారు. వారు చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నాను. గతంలో గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఉద్యోగం అంటే గౌరవప్రదమైనదిగా భావించేవారు. వైద్యవృత్తి ఈ మధ్యకాలంలో గత 10 సంవత్సరాలుగా కార్పొరేట్ హాస్పిటల్స్ కానివ్వండి గుంటూరుకు సంబంధించి, గుంటూరు విజయవాడకు మధ్య ప్రైవేటు మెడికల్ కాలేజ్‌లు, ఎన్‌ఆర్ ఐ హాస్పిటల్స్, గుంటూరు నర్సరావుపేట మధ్య కాటూరు హాస్పిటల్స్ అని వచ్చింది. వారు కొంత ఆకర్షణీయమైన జీతభత్యాలు ఇస్తున్న పరిస్థితి చూస్తున్నాము. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని గతంలో గుంటూరు జనరల్ హాస్పిటల్‌కు ఉన్న పేరు ప్రఖ్యాతులను దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు ఇందాక చెప్పారు. ఇది గత రెండు మూడు సంవత్సరాల నుండి వచ్చినవి కాదు. గత అనేక సంవత్సరాలుగా వస్తున్న మార్పు వలన ఈ పరిస్థితి వచ్చింది కాబట్టి దీనిని సరిచేయడానికి పూర్వపు పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావడానికి ప్రయత్నాలు చేయాలి. మంత్రిగారు ముఖ్యమంత్రిగారి ద్వారా చేయించాలని మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, తప్పకుండా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళతాను. వెళ్లి చూస్తాము. అదేవిధంగా ప్రభుత్వ బోధనా కళాశాలల్లో యుజిసి వేతనాలు ఇవ్వడం జరిగింది. కొంత శాలరీస్ కూడా పెంచడం జరిగింది. మిలీనియయం బ్లాక్ గురించి కూడా సభ్యులు అడిగారు. దీనిని ఎన్ ఆర్ ఐలు కూడా కోరి వున్నారు. ఈ మధ్య తానా కాన్ఫరెన్స్‌కు వెళ్లనపుడు గుంటూరు మెడికల్ కాలేజ్ నుండి ఉత్తీర్ణులై ఎన్‌ఆర్ ఐలుగా వున్నవారు ఒక ఫోరంగా పెట్టి పిలిచారు. వారితో మాట్లాడితే వారు గుంటూరు మెడికల్ కాలేజ్‌కు రు. 5 కోట్లు మిలీనియం బ్లాక్ కట్టించడానికి ఇస్తామని అన్నారు. గవర్నమెంట్ సహాయం అందిస్తుంది. సిఎం గారితో మాట్లాడడం జరిగింది. త్వరలోనే జరుగుతుంది. వారు దానికి కావలసిన ఎక్విప్‌మెంట్ ఇవ్వడానికి కూడా అంగీకరించారు. దానిని మేము ఎంకరేజ్ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి ః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో మంత్రిగారుచెప్పినట్లుగా పిహెచ్‌సిలలో డాక్టర్ల కొరత తీవ్రంగా వుంది. జనరల్ క్వశ్చన్‌గా అడుగుతున్నాను. లక్షలు ఖర్చుపెట్టి వైద్యవిద్య నేర్పిస్తే ఎంబిబిఎస్ కంప్లీట్ అయిన తరువాత కొంత మండి ప్రైవేటుకు, కొంతమంది ఫారిన్ పోవడం జరుగుతోంది. దీనిని నిరోధించడానికి ఏదయినా ప్రతిపాదన ఉందా ?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : ఈ విషయంలో ప్రాసెస్ చేస్తున్నాము . త్వరలో నిర్ణయం తీసుకోబడుతుంది .

## 70వ నియమము క్రింద ప్రభుత్వ దృష్టికి తేబడిన
## అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల అంశము
## ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న అధ్వాన్న పరిస్థితులను గురించి

Dr. K. Nageshwar - Will the Minister for School Education be pleased to state:

a) The poor conditions of the Government Schools are a cause of serious concern even in State Capital, Hyderabad;
b) What is the Governments assessment of the problem; and
c) What are the steps initiated by the Government in this regard?

**MINISTER FOR SCHOOL EDUCATION (SRI C. DAMODHARA RAJANARASIMHA):**

a) Yes, sir.
b) Infrastructur facilities in Government Schools, having own buildings, have been assessed.

I. Basic data on Schools:

| | |
|---|---|
| 1. Total No. of Government Schools (PS, UPS & HS) | 829 |
| 2. No. of Schools running in Govt. Buildings & Community Halls | 532 |
| 3. No. of Schools running in Rented Buildings | 297 |

II. Construction of Additional classrooms and new School Buildings:

| | |
|---|---|
| 1. No. of Schools for construction of Additional Classrooms | 48 |
| 2. No. of Additional Classrooms sanctioned in 48 Schools | 249 |
| 3. No. of New School Buildings Sanctioned | 64 |
| 4. No. of School Buildings in which construction is in progress | 22 |

III Basic Amenities:

Total No. of Government Schools 829

No. of schools in Government Buildings 532 and No. of schools in private buildings 297

| S.No. | Amenities | No. of Schools having facilities | No. of Schools not having facilities |
|---|---|---|---|
| 1 | Drinking water | 741 | 88 |
| 2 | Furniture | 537 | 292 |
| 3 | Electricity | 728 | 101 |
| 4 | Toilets | 829 | 0 |

For the schools that are being run in private buildings, the owners of the buildings are providing toilets, drinking water and electricity facilities.

c) Steps initiated by the Government are as follows:

1. <u>Drinking Water:</u>

- An amount of Rs.25 lakhs has been paid to MD., HMWSSB for providing water connection for 170 Government Schools, out of which 82 schools are given connection, remaining connections are not given for want of road cutting permissions from GHMC, and laying new lines.
- Water bills to an amount of Rs.7.8 lakhs have been paid for restoring to water connection for 68 schools during March, 2007

2. <u>Electricity:</u>

The Chief Engineer, APCPDCL has been requested to privide new electricity connections for 101 schools, which are not having electricity facility, through Lr.No.A1/DEO, Hyderabad/Ele 07 dated 22-06-2007. The work is under process.

An amount of Rs.13.79 lakhs towards arrears of electricity bills pertaining to 140 schools, has been paid to APCPDCL, Hyderabad during March, 2007, in order to restore the power connection.

3. <u>Furniture:</u>

14500 duel desk are provided to 537 Government Schools with an amount of Rs.5-00 crores given by the MCH, Hyderabad.

Still there is a requirement of 9900 duel desks. On the request of District Collector, the Commissioner, GMCH has promised to provide funds i.e., Rs. 6.5 crores for procuring remaining furniture i.e., 9900 duel desk to the Government Schools.

4. <u>Construction of Toilets:</u>

276 Government school buildings are provided with toilet facility for the last two years.

5. <u>Maintenance of Toilets:</u>

Though, the services of 132 Scavengers are utilized for maintenance of Toilets in Government schools, the maintenance is very poor due to meagre amount i.e., 80/- per month paid to them. Therefore, during the last academic year "Suvidha Scheme" had been implemented with the funds of SSA in 212 Government schools. But, for this year, there is an objection to utilize the funds of SSA.

6. <u>Construction of New Government School Buildings:</u>

To provide accommodation to 106 schools running in rented buildings, particularly in Old City area, 63 Government sites, belonging to different Government Departments, are identified and submitted proposals to Government, for handing over these lands to the Education Department.

Let me first congratulate Sri K. Nageshwara Hon'ble Member because the question is very good. I appreciate his concern. Out of all the Government Schools in Hyderabad whether they are poor, pathetic or average, what is the assessment and what the government is doing? Let me not say that it is pathetic. But I can say that it is average and let me go through the figures. The total number of students studying in the city is 8.60 lakhs. The total number of Government schools are 829, The number of schools running in Government buildings are 532 and the number of schools running in rented buildings are 297. And with regard to basic amenities such as drinking water, toilets, electricity and furniture, in the year 2005-06, the High Court of Andhra Pradesh gave direction to provide basic amenities to the Government schools in Hyderabad. Basically, a lot has to be done.

డ్రింకింగ్‌వాటర్ విషయానికి వస్తే 760 స్కూల్స్‌కు ఈ వ్యవస్థ ఏర్పాటుచేశాము . ఫర్నిచర్ 537 స్కూల్స్‌కు ఏర్పాటుచేశాము . 292 స్కూల్స్‌కు ఇంకా ఏర్పాటుచేయాలి . ఎలక్ట్రిసిటీ 728 స్కూల్స్‌కు ఏర్పాటుచేశాము . ఇంకా 101 స్కూల్స్‌కు పవర్ కనెక్షన్ ఇవ్వాలి . మరుగుదొడ్ల నిర్మాణం నూరుశాతం చేశాము . ఇంకా చేయాలి . కొత్త భవనాల నిర్మాణం ప్రస్తుతం 64 టేకప్ చేశాము . ఇందులో ఈరోజు వరకు 22 నిర్మాణాలు పూర్తి అయినాయి . ఇంకా చాలా చేయవలసి ఉంది . The Government is trying its best to do. The major problem pertaining to the school education in the city is scattering of Primary, Upper Primary and High Schools. ఈ స్కూల్స్‌ను అమాల్గమేట్ చేయాలి . ఇది ఏ రకంగా ఉంటుందంటే స్కూల్స్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటే స్టూడెంట్ లేరు . కొన్ని స్కూల్స్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, స్టూడెంట్స్ ఉన్నారు . స్టూడెంట్స్ ఉంటే టీచరు లేరు . ఈ రకంగా రకరకాల ఇబ్బందులు ఉన్నాయి . దీనికి పరిష్కారం ఏమిటి ? ఏ విధంగా చేస్తే ఈ స్కూల్ వ్యవస్థ బాగుపడుతుంది , విద్యా ప్రమాణాలు పెరుగుతాయి ? సంఖ్య పెరుగుతోంది , స్కూల్స్ అమాల్గమేషన్‌కు ఒక పరిధి పెట్టుకోవాలి . దీనికి ఎంత రేడియస్ ఉండాలనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది . దానికితోడు సుమారు మూడు మాసాల క్రితం వేరు వేరు శాఖల క్రింద ఉన్న ప్రభుత్వస్థలాలను గుర్తించి ఆ స్థలాలను ఎడ్యుకేషన్‌కు డిపార్ట్‌మెంట్‌కు అప్పగించడం ద్వారా కార్పొరేట్ స్థాయిలో భవన నిర్మాణాలు, బేసిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది . నేను ఇంతకుముందు అన్నట్లుగా ఇబ్బందులు ఉన్నాయి . టీచర్ల సంఘాలులలో ఎంఎల్‌సిలు కూడా ఉన్నారు . మేధావులు ఉన్నారు . ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు . ప్రతి ఒక్కరి బాధ్యత . The Government is open for discussion, the Government is open to suggestions and the Government is here to do something to enhance the education system in twin cities.

డా . కె . నాగేశ్వర్ : మంత్రిగారు చాలా గట్టిగా సెల్ఫ్‌గోల్ చేసుకున్నందుకు వారిని అప్రిషియేట్ చేస్తూ, అధికారులు ఇచ్చిన గణాంకాలకు, మేము సేకరించిన గణాంకాలకు చాలా వ్యత్యాసం ఉంది . మళ్లీ మంత్రిగారు కొన్ని విషయాలను పరిశీలించాలని కోరుతున్నాను . ఉదాహరణకు 30 శాతం స్కూల్స్‌లో కనీసం మంచినీటి సదుపాయం గానీ ఇతర బేసిక్ ఎమినిటీస్‌గానీ లేవు .

మ. 12.30

డా కె. నాగేశ్వర్ : సుమారు 60 శాతం పాఠశాలలో విద్యుత్ సరఫరా సరిగా లేదు. కనెక్షన్ ఉంటే సరిపోదు. విద్యుత్ సరఫరా లేదు. 40 శాతం పాఠశాలలో కాంపౌండ్ వాల్స్ లేవు. ఆ విధంగా ఉన్నటువంటి

పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా ఉండటం లేదు. ఈ రోజు మంత్రి గారు చెప్పినట్లుగా ఈ రోజు గణనీయమైన సంఖ్యలో రెంటెడ్ బిల్డింగ్స్ లో 25 శాతం పాఠశాలలు నడుస్తున్నాయి అందువల్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పైన మంత్రి గారు ఇచ్చినటువంటి అస్సెస్‌మెంటును అప్రిషియేట్ చేస్తున్నాను. దానిని మరింతగా సవివరంగా చెక్ చేసి ఒక నివేదిక తయారు చేసుకోవలసిన అవసరం ఉంది అధ్యక్షా! ఎందుకంటే హైదరాబాద్ నగరానికి ఒక ప్రెస్టేజియస్ సిటీగి, గ్రేటర్ హైదరాబాదుగా, వరల్డు క్లాస్ సిటీగా చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలు ఇంత అధ్వాన్నమైన స్థితిలో ఉంటే ఇది వరల్డ్ క్లాస్ సిటీగా మారడం అసాధ్యం . అందువల్ల మేము ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పెంచాలని. రెండవ విషయం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న చోట పిల్లలు లేరు, పిల్లలు ఉన్న చోట టీచర్సు ఉండటంలేదు. ఉదాహరణకు ఇక్కడ పోలీసులైన్‌లోని స్కూలులో 16 రూములు ప్రైమరీ సెక్షన్‌కు కేటాయించారు. 600 మంది పిల్లలుఉన్నరు. ముగ్గురు టీచర్సు ఉన్నారు. ఇప్పుడు అక్కడ అడ్మిషన్సు ఆపి వేశారు. ఇంకా ఎక్కువ మంది పిల్లలను అడ్మిట్ చేసుకుంటే స్కూలును నడపలేమని. ఉదయం 10 గంటల తర్వాత పిల్లలను ఇంటికి పంపిస్తున్నారు. అందువల్ల స్కూల్‌లో అడ్మిషన్సు లేవన్నారు. కాబట్టి ఈ బాటిల్ నెక్ సిచ్యువేషన్‌ని సవరించవలసిన అవసరం ఉంది.

రోడ్ వైడనింగ్ చేస్తే స్కూల్స్ ఎగిరిపోతున్నాయి. అక్కడి టాయిలెట్స్ ఎగిరి పోతున్నాయి. మన దగ్గర పంజగుట్ట స్కూలు ,హైటెక్ సిటీకి సమీపంలో , శాసన మండలికి సమీపంలో ఉన్నటువంటి స్కూల్సులో రోడ్ వైడెనింగ్‌లో టాయిలెట్స్ ఎగిరిపోయాయి. క్లాస్ రూమ్సు ఎగిరి పోయాయి. దానితో రోడ్లపైన పాఠాలు చెప్పుకుంటున్నారు. మీకు తెలుసు, పంజగుట్టలో కార్లలో పోవాలన్నా భయం వేస్తుంది. మరి అలాంటి పరిస్థితిలో పిల్లలు అక్కడ ఎలా చదువు కుంటారు?

అలాగే కొన్ని చోట్ల పాఠశాలల బిల్డింగ్సు నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. ఉదాహరణకు నల్లగుంట, మలక్‌పేట, లాలాపేట, రెజిమెంటల్‌బజార్ స్కూల్సు కన్‌స్ట్రక్షన్స్ మొదలై మధ్యలో ఆగిపోయాయి. పిల్లలు ఏమి చేయాలో అర్థంగాక త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. అలాగే ఈ రీ స్ట్రక్చరింగ్, రీలొకేషన్స్ పేరిట నాంపల్లి స్కూలును 7 కి.మీ. అవతలపడేశారు. ఒక స్కూలుని మరొక స్కూల్‌లో కలిపారు. అసలు ఉన్న స్కూల్‌లోనే ఫెసిలిటీస్ లేవు. అందులో మరో స్కూల్‌ని తెచ్చి పెడితే ఇక అక్కడి పరిస్థితి ఎలా ఉంటుంది? ఆ పరిస్థితులు దేవుడికే తెలుసు.

వెనుకటికి ఒక ఆసామీ తన ఇద్దరు బిడ్డలకూ 26 ఏళ్ల వయసుగల వరుడిని తీసుకురమ్మంటే వెతికి దొరకక చివరికి 52 ఏళ్ల వరుడిని తీసుకు వచ్చి ఇద్దరికి చేశాడు పెళ్లి . ఆ రకంగా ఈ స్కూల్స్ అమాల్గమేషన్ ఉంది. అందువల్ల ఇది ఏ విధంగా సాధ్యమవుతుంతో మాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం రెంటెడ్ బిల్డింగ్స్‌కు సంబంధించి మంత్రి గారు స్క్వేర్ ఫీట్‌కు రూ. 5 రెంటు ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. మాకు తెలిసిన మేరకు ఈ హైదరాబాదులో ఆ 5 రూపాయలకు నిలబడటానికి కూడా రెంటుకు స్థలం దొరకదు. కాబట్టి మంత్రి గారు దీనిని సవరించాలి. ఎక్కడా కూడా స్కేర్ ఫీటుకు రూ. 5 కు హైదరాబాదులో నిలబడటానికి కూడా ప్లాట్ దొరకదు. రెంటెడ్ బిల్డింగ్స్‌లో నడుపబడుతున్న స్కూల్సు రెంటు కట్టలేక పోవడంతో మూసి వేసే పరిస్థితి ఈ రోజు ఉంది. షేక్‌పేటలో 6 స్కూల్సు ఈ విధంగా

మూతపడ్డాయి. బండ్లగుడాలో 7 స్కూల్సులో యజమానులు తాళాలు కొనుక్కుని తాళం వేయడానికి సిద్ధంగా ఉన్నారు ఎప్పుడు తాళం వేద్దామా అని. ఆ విధంగా ఉన్నాయి పరిస్థితులు.

అలాంటి పరిస్థితిలో నాకు ఆశ్చర్యం వేస్తుంది కేంద్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ సెస్ 2 శాతం వేసింది. అది సార్వత్రిక ప్రాథమిక విద్యకు ఖర్చు పెడతామని అనడం, హైదరాబాదు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల పన్నులు వసూలు చేస్తున్నారు. వాటిపైన 2 శాతం సెస్సు వేస్తున్నారు. మరి ఆ డబ్బులన్నీ హైదరాబాదుకు రావడం లేదా? వస్తే మనం ఖర్చు చేయడం లేదా? నిధుల కొరత లేదు. సర్వశిక్షా అభయాన్‌కి నిధులు ఇచ్చినా మనం ఖర్చు పెట్టలేని స్థితిలో ఈ నాడు ఈ వ్యవస్థ ఉంది. ఈ రోజు దీనికి తోడు ల్యాండ్ గ్రాబింగ్స్ ఒకటి. పాత నగరంలో హఫీజ్ బాబానగర్, గుర్రం చెరువు వద్ద స్కూల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అంతా అయిన తర్వాత స్థానిక నాయకులు దానిని కబ్జా పెట్టారు. ఆ కబ్జాల ప్రమాదం కూడా ఈ నాడు ఉంది. అందుకే మేము ప్రభుత్వాన్ని కోరేది మీరు జలయజ్ఞం చేపట్టారు. చాలా సంతోషం . ఈఅదే విధంగా విద్యా యజ్ఞం కూడా చేపట్టండి. వరుణుడికి పూజ చేస్తున్నారు. కానీ ఆ వరుణ దేవుడు ఇప్పటికే కాంగ్రెసు పార్టీలో క్రియాశీల సభ్యత్వం తీసుకున్నాడు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో ఆయన ఋతు పవన శాఖ మంత్రిగా ఉన్నారు. అందువల్ల సరస్వతీ దేవి పూజ కూడా చేపడితే పిల్లలు చదువుకుంటారని మా అభ్యర్థన.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఈ హైదరాబాదు సిటీలో స్కూల్సు గురించి గత 25 సంవత్సరాలలో పత్రికలలో రాయని ఎడిటోరియల్ లేదు. ఇదివరకు ప్రతి శాసన సభా సమావేశంలోనూ దీని గురించి చర్చించడం జరిగింది. కానీ ఏమిటో తెలియదు గత పాతిక సంవత్సరాల నుంచీ ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే ఉన్నట్లు పరిస్థితి ఉందని అధ్యక్షులకు చెప్పదలచుకున్నాను. నేను స్టేటిస్టిక్స్ చూపించి మీ యొక్క సమయాన్ని వేస్ట్ చేయదలచుకోలేదు. ఒక్కటే రిక్వెస్టు చేస్తున్నాను అధ్యక్షుల వారిని. దీనిపై ఒక హౌస్ కమిటీని వేయండి. హౌస్ కమిటీ వేస్తే, ఆ కమిటీ హైదరాబాదు సిటీలో ఉన్న స్కూల్సు అన్నిటినీ అది చూసి వచ్చిన తర్వాత ఒక రిపోర్టు మీకు సమర్పించ వలసిందిగా మీరు ఆదేశిస్తే బాగుంటుందని నా యొక్క ప్రార్థన.

శ్రీ బి. మోహన రెడ్డి : అధ్యక్షా, ఒక ప్రత్యేకమైన పేరు ఉన్నటువంటి చరిత్ర కలిగినటువంటి నగరం హైందాబాదు చాలా పెద్ద పెద్ద ఇనిస్టిట్యూషన్స్ ధాటికి తట్టుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ఉండాలి. మినిష్టరు గారు ఉత్సాహవంతుడు, కొత్తగా వచ్చారు. చేయాలనే తపన ఉంది. అయితే , 100 శాతం టాయిలెట్సు స్కూల్సులో ఉన్నాయని , కట్టించామని అంటున్నారు.

అధ్యక్షా, మనం డైరెక్టుగా ఇద్దరు ముగ్గురు సభ్యులం ఎల్‌బి స్టేడియం ప్రక్కన ఉన్న స్కూలుకు పోయి అక్కడ టాయిలెట్స్ పరిస్థితి ఎలా ఉందో చూసి వద్దాం. నిజానికి అక్కడ యూరిన్ పోయగలిగితే గ్రేట్. ఎందుకు చెబుతున్నానంటే అలాంటి పరిస్థితులుం అక్కడ ఉన్నాయి. ఇక్కడ పెద్ద పెద్ద కార్పొరేట్ ఇనిస్టిట్యూషన్ స్కూల్సు ఉన్నాయి. వాటిని తట్టుకోవడానికి మనం ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలూ ఇచ్చి, టీచర్సును ఇచ్చి చేస్తే తల్లిదండ్రులు పిల్లలను పంపడానికి అవకాశం ఉంటుంది.

అదే విధంగా ఉర్దూ పాఠశాలల్లో పిల్లలు ఎక్కువగా ఉన్నారు. గదులు తక్కువ ఉన్నాయి. షిఫ్టింగ్ సిస్టంలో చాలా పాఠశాలలు నడుస్తున్నాయి. కాబట్టి దానిని సరి చేయవలసిన అవసరం ఉంది. కొత్తగా పాఠశాలలను నిర్మిస్తే సమస్య ఉండదు. అదే విధంగా టీచర్సు ఉన్న చోట్ల పిల్లలు లేరు అంటున్నారు. పిల్లలు

ఉన్న చోట్ల సౌకర్యాలు లేవు అంటున్నారు. నేను మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువ స్తున్నది ఏమిటంటే , పిల్లలు లేని చోట టీచర్సు ఉండీ ప్రయోజనం ఉండదు. కాబట్టి ఎక్కడైతే పిల్లలు ఉన్నారో అక్కడకు టీచర్సును తీసుకు వెళ్లండి. అక్కడ పని చేయమని చెప్పండి. అక్కడ టీచర్సును వారిని వేయండి. ప్రభుత్వ పాఠశాలలను మనం స్ట్రెంగ్త్ న్ చేస్తేనే హైదరాబాదు సిటీలో ప్రైయివేటు పాఠశాలల కాంపిటీషనును తట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయుల కొరత చాలా ఉంది. మొట్టమొదట ఉపాధ్యాయుల కొరతను నివారించవలసిన అవసరం ఉంది. ఉపాధ్యాయులు లేకపోతే ఏ పేరెంటూ కూడా తమ పిల్లలను ఆ పాఠశాలల్లో చేర్చడానికి సిద్ధంగా లేరు. ఇప్పుడు విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు రిజల్టు చూసినట్లైతే థర్డ్ క్లాసులు ఎక్కువగా ఉండేవి. ఫస్ట్ క్లాసులు కొద్దిగా ఉండేవి. ఇప్పుడు ఫస్ట్ క్లాసులు చాలా వస్తున్నాయి.

శ్రీ పి. సుబ్బా రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు హైదరాబాదు గురించి వాస్తవాలు ఒప్పుకున్నందుకు వారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక పాయింట్ నేను వారిని అడగదలచుకున్నాను. రూ. 80 తో లెట్రిన్స్ క్లీన్ చేసే స్కావెంజర్స్ ఈ రోజు ఎవరూ లేరు. ఆ విధంగా రూ. 80 తీసుకుని పని చేస్తున్నారని ప్రభుత్వం చెప్పడం చాలా బాధాకరమైన అంశంగా నేను ఇక్కడ మనవి చేస్తున్నాను. వారిచ్చిన సమాధానంలోనే ఈ విషయం ఉంది. సువిధ అనే పథకం కింద చేయాలని ప్లాన్ చేశారన్నారు. కాని ఎస్ఎస్ఏ నిధులు వినియోగించడానికి ఆక్షేపణ ఉంది అన్నారు. ఏమి ఆక్షేపణో దయచేసి చెప్పవలసిందిగా తమ ద్వారా నేను వారిని కోరుతున్నాను.

పాతనగరంలో ఉన్న పాఠశాలల పరిస్థితి చుక్కా రామయ్య గారు అన్నట్లు చాలా దయనీయంగా ఉన్నాయి. ఇందులో ఇంకా కొన్ని చేర్చవలసిన అంశాలున్నాయి. కాబట్టి వెంటనే దానికి ప్రత్యేకమైన సభా సంఘాన్ని నియమిస్తే పూర్తి వివరాలు తీసుకుని రావడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రం అంతటాం ఇదే పరిస్థితులు ఉన్నాయి. నిన్నటి దినం అన్ని జిల్లా కలెక్టర్సు కార్యాలయాలలో మౌలిక వసతుల గురించి అన్ని ఉపాధ్యాయ సంఘాల వారు ధర్నాలు చేయడం జరిగింది. ఎప్పటిలోగా ఈ మౌలిక వసతులు కల్పించడానికి ప్రయత్నం చేస్తారు? కోర్టు మొట్టికాయలు వేసింది ప్రభుత్వానికి.

మ.12.40

జూన్ లోపల పూర్తి చేస్తామన్నారు, ఎప్పటి లోపల పూర్తి చేస్తారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో ప్రభుత్వ పాఠశాలలు బాగా నిర్వహింబడాలని మా ఛైర్మన్‌గారు సమయం ఇచ్చినందుకు వారికి ప్రత్యేకంగా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీద్వారా మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఎక్కడైతే పిల్లలు చదువుకుంటారో, ఆ పిల్లలకు అనుగుణంగా పాఠశాలలు వుండాలి. పాఠశాల ఒక దగ్గర, పిల్లలు మరొక దగ్గర వుంటే ఎలా? గవర్నమెంటు హైస్కూల్ గౌలిగూడలో వుండేది ఎక్కడ, బంజారాహిల్స్ ఉండేది ఎక్కడ? గౌలిగూడ పిల్లలు బంజారాహిల్స్‌కు పోవడం ఎలా? నాంపల్లిలో వుండే పాఠశాలను బొరబండకు మార్చుట ఎలా? శాలిబండలో వుండే పాఠశాలను కాచిగూడకు మార్చుట ఎలా? ఒక పాఠశాల ఎక్కడైతే ఏర్పాటు చేయబడిందో, ఒకవేళ మార్పులు చేయాలనుకుంటే, ఆ పాఠశాల పిల్లలను పరిసరాలలో సర్దుబాటు చేయాలి.

అంతే గానీ ఎంతో దూరంలో వున్న పాఠశాలలకు ఏవిధంగా మార్పు చేస్తారు? ఈవిధంగా మార్పు చేయడానికి గల కారణాలేమిటో మంత్రిగారు స్పష్టంగా తన సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి : సార్, నేను మాట్లాడడానికి లేవలేదు. నేను ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవదీయదలుచుకున్నాను. You are requested to hear. ఈ కాలింగ్ అటెన్షన్ మోషన్ వేసినపుడు, వేసిన వారు మాత్రమే మాట్లాడాలే తప్ప వేరే ఎవ్వరూ మాట్లాడకూడదు. నేను 23 ఏళ్ల నుంచి అసెంబ్లీలో సభ్యునిగా వున్నాను కాబట్టి ఆ సాంప్రదాయం నాకు తెలుసు కాబట్టి దాన్ని ఫాలో చేస్తే మిగతా సబ్జెక్టులు చర్చించడానికి అవకాశం వుంటుంది. దయచేసి మీరు క్షమించాలి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో వుండే స్కూళ్ల స్థితిగతులు పరిశీలించడానికి, వాటిని మెరుగుపరచడానికి ఏదైనా ఒక హౌస్ కమిటీ వేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? వేయాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండు చేస్తున్నాం . మంత్రిగారు దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రభుత్వం జలయజ్ఞం, భూయజ్ఞం చాలా విజయవంతంగా చేపట్టింది. నాగేశ్వర్‌గారు అన్నట్లుగా Let us also start Saraswati Yagnam. The Government have accepted that there are certain deficiencies and we are prepared and open for discussion and suggestions. హౌస్ కమిటీ అన్నది ఎప్పుడు వేస్తాం – ఏదైనా అవకతవకలు జరిగినప్పుడు, మిస్సాప్రోప్రియేషన్ జరిగినా, అటువంటి ల్యాప్సెస్ జరిగినపుడు హౌస్ కమిటీ వేస్తాం . we are all educated and positive minded people. Let us call for a meeting of District Collector and other Officials of Hyderabad district administration. We will have very detailed discussion. The Government is open for discussion అందరితో మీటింగు పెట్టి ప్రొద్దున నుంచి సాయంత్రం వరకు చర్చిద్దాం . చుక్కా రామయ్యగారు, పల్లె రఘునాథరెడ్డిగారు వీరందరూ హౌస్ కమిటీ వేయమని అడిగారు. మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, పాఠశాలల్లో టాయిలెట్స్ చాలా అధ్వాన్నమైన పరిస్థితుల్లో వున్నాయన్నారు. సుబ్బారెడిగారు కూడా అదే విషయం ప్రస్తావించారు. హైకోర్టు డైరెక్షన్స్ ఇచ్చింది, మీరు ఎప్పటిలోగా దాన్ని ఆచరణలోకి తెస్తారని. సుధాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, పాఠశాలలు ఒక దగ్గర, పిల్లలు ఒక దగ్గర, మనిషి ఒక దగ్గర, మనసు ఒక దగ్గరగా వున్నట్లుందన్నారు. As far as drinking water is concerned 70% we have achieved. We are supposed to achieve another 25-30%, which will be completed in another 2 months.

With regard to toilets, 100% toilets are there in every school. The only thing is the issue of maintenance and that is important. ఈ సంవత్సరం సువిధ అనే ఒక సంస్థతో మేము ఆల్‌రెడీ మాట్లాడాం . రూ. 50, 60 లక్షలు వాళ్లు అడుగుతున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో hygienic conditions maintain చేయాలంటూ టాయిలెట్స్ నిర్వహణ వారికి అప్పజెబుతున్నాం . 101 స్కూల్స్‌లో పవర్ కనెక్షన్ లేదు. దానికి సిపిడిసిఎల్ వారితో చర్చించి, ఒక ఎస్టిమేషన్ ఇవ్వమన్నాం . ఒకసారి ఎస్టిమేషన్ వచ్చిన తర్వాత we are going to give them the budget. సుమారు 88 స్కూల్స్‌లో రీకనెక్షన్ కోసం రూ. 13 లక్షల వరకు కేటాయించాం, ఆల్‌రెడీ కనెక్షన్ కూడా ఇచ్చారు. ఇంకా లోసుగులు, imperfections ఉంటే as I have already mentioned, let us have a discussion. టీచర్స్ లేరని, పిల్లలు ఒక దగ్గర,

పాఠశాలలు ఒక దగ్గర తదితర సమస్యలు చెప్పారు, వీటిని ఏవిధంగా పరిష్కరించాలో మనమంతా కలిసి ఆలోచన చేయాలి. ఏమి చేస్తే వ్యవస్థ బాగుపడుతుందో ఆలోచన చేయాలి. ఉదాహరణకు చెబుతున్నాను, నల్లకుంట వుంది, బహుశా నాగేశ్వర్ గారికి తెలియదేమో, నేను నల్లకుంటలో పుట్టి, నల్లకుంటలోనే పెరిగాను. నాది మెదక్ అనుకోవచ్చు, కాదు. I have personally visited that school, which is incomplete. Why is it incomplete?. It is basically because of the escalations in the price of cement and steel. The Contractor could not afford. I have called for meeting of the Collector. We have given them instructions that we will meet the escalation cost. మీరు పనులు మొదలు పెట్టండని చెప్పాం . That was the decision we have taken. నల్లకుంటలో ఒక కిలోమీటరు రేడియస్‌లో పది స్కూల్స్ వున్నాయి. ఒక స్కూలులో వంద, రెండు వందలు విద్యార్థులుంటే ఒక టీచరే వున్నారు. అలాగే మరొక స్కూలులో ఆరు వందల మంది వుంటే అక్కడా ఒకే టీచరున్నారు. ఒక స్కూలులో స్ట్రెంగ్త్ వుంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఒకటి, రెండు కిలోమీటర్ల రేడియస్‌లో వున్న స్కూల్స్‌కు సంబంధించి ఏమి చేస్తే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వస్తుంది? త్రాగునీరు, టాయిలెట్స్, పవర్ కనెక్షన్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం వుంది. వీటన్నింటినీ చేయాలంటే ఒక నిర్ణయం తీసుకోవాలి. ఏదైనా చేయాలంటే రాజకీయ రంగు వస్తోంది,రాజకీయ రంగు రాకూడదంటే లోకల్ లీడర్స్ గానీ, ఎంఎల్‌సిలు, ఎమ్మెల్యేలు అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, ఒక మీటింగు నిర్వహించి we will decide what best can be done ఆరు నుంచి తొమ్మిది మాసాలలో we can definitely get the results అని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.**12.50**

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా మినిస్టర్ గారికి చాలా స్టడీ చేయటానికి ఉత్సాహం వుంది. దీనికి సంబంధించి హైదరాబాదులోనే కాకుండా జిల్లాలలో కూడా చాలా సమస్యలున్నాయి. ఇవి ఒక మీటింగ్ ఇంటరాక్షన్‌తో పరిష్కారమయ్యేవి కావు. ఎందుకంటే 60 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కూడా మనం ఈ పరిస్థితుల్లో వున్నాం. అందుకనే కాస్త లోతుగా స్టడీ చేయటానికి ఒక సభా సంఘం వేసి దానికి మంత్రి గారే ఛైర్మన్‌గా వుంటే ప్రైమరి ఎడ్యుకేషన్‌ను బాగు చేయటానికి అవకాశముంటుంది. కాబట్టి దీనిలో పర్సనల్ ప్రిస్టేజీకి పోనవసరంలేదు. దాని వల్ల వాల్యూబుల్ సజెషన్స్ తీసుకొని సరిచేయటానికి అవకాశముంటుంది. కాబట్టి We are requesting through you సభా సంఘాన్ని వేసినట్లయితే to study and give some suggestions. I am requesting though you the Minister to accept the House Committee.

SRI C. DAMODARA RAJA NARASIMHA: Government is very serious Sir. I started giving answer by appreciating Nageswar garu. I have said let us start Saraswati Yagnam and appreciated that this is a very good question which he has asked the Government. This Government has a commitment. This Government has vision. We want to add something for this department because everybody is concerned about this ఒక్కసారి మీటింగ్‌కాదు పదిసార్లు మీటింగ్స్ పెట్టుకోండి.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ కె.దిలీప్ కుమార్: అధ్యక్షా, మేం తప్పులను ఎంచటానికి కాదు. మంత్రి గారికి ఒక రిక్వెస్ట్ చేసేదేమంటే సభా సంఘాన్ని వేస్తే అందరూ సలహాలు ఇస్తారు కాబట్టి సభా సంఘానికి మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము.

డా.కె.నాగేశ్వర్: అధ్యక్షా, అవకతవకలు జరిగితేనే సభా సంఘాన్ని వేయాలన్న డిమాండ్‌చేయొచ్చునని మంత్రి గారంటున్నారు. నిజమే. కాని అవతవకలు జరిగిన సందర్భాలలో వేసిన సభా సంఘాల నివేదికలు అమలు కాకుండా ఏమైపోయాయో మనందరికీ తెలిసిందే. కాని ఈ శాసన మండలి చరిత్రలో ఈ సభా సంఘం యొక్క నివేదిక అమలుపరచిన సభా సంఘంగా నిలబడే అవకాశముండేటట్లు చేద్దాము. కాబట్టి ప్రభుత్వం దీనిపై సభా సంఘాన్ని వేయటంలో నష్టం లేదు. ఎందుకంటే మంత్రి గారి కృషిని అప్రిషియేట్ చేస్తున్నాము. అయినప్పటికీ మన హైదరాబాదు నగరంలో ఔటాఫ్ స్కూల్ విద్యార్థుల సంఖ్య పెరిగిపోతున్నది. బాల కార్మిక వ్యవస్థ పెరిగిపోతున్నది. బాలకార్మిక వ్యవస్థకు మన భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా వుంది. దీనిని మేము ఆవేదనతో అంటున్నాము. ఇంతకుముందు మంత్రి గారే అన్నారు. నల్లకుంట లో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులకు సంబంధించి కాంట్రాక్టర్ తన పనులు పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం చేయాల్సిన పని పూర్తి కాలేదని. రెండేళ్ల క్రితం పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య వెయ్యి వుండగా ఇప్పుడు 500కు తగ్గిపోయింది. చదువుకుంటున్న విద్యార్థులకు కూడా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో మనం పాఠ్యపుస్తకాలను అందించలేని పరిస్థితిలో ఉన్నాము. ఇప్పటికీ ఇంకా లక్ష పాఠ్యపుస్తకాల కొరత వుంది. మా అబ్బాయి పదవ తరగతి చదువుతున్నాడు. నీవు ఎం ఎల్‌సిగా వున్నావు కాని మాకు పాఠ్యపుస్తకాలు కూడా సకాలంలో ఇప్పించేలేకున్నావని నన్ను నిలదీస్తున్నాడు. అందుకేవిద్యారంగానికి సంబంధించి మనం వినూత్నమైన ప్రణాళికలతో ముందుకెళ్లాలి. విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలి. బాల కార్మిక వ్యవస్థకు అవకాశం లేకుండా ప్రతి పేద బిడ్డ కూడా చదువుకునేందుకు అవకాశం కల్పించాలి. ఈనాడు మన హైదరాబాదు నగరం, మరియు దాని చుట్టుపక్కల వేల, లక్షల కోట్ల వ్యాపారాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ రంగం నుండి మరియు కార్పోరేట్ విద్యాసంస్థల నుండి ఒక శాతం విద్యా సెస్ వసూలుచేసినట్లయితే ఆ డబ్బుతో పేద బిడ్డలకు చదువు చెప్పడానికి అవకాశముంది. ఈనాడు మన హైదరాబాదు నగరంలోని 279 హైస్కూళ్లకు గాను 215 హైస్కూళ్లలో ఇంగ్లీష్ టీచర్లు లేరని, అదేవిధంగా 70, 80 శాతం స్కూళ్లలో ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ లాంటి సబ్జెక్ట్ టీచర్లు లేరని ఈ మధ్య మనం పత్రికలలో చూస్తున్నాము. కాబట్టి మనకు స్కూల్ బిల్డింగ్స్, స్కూల్ టీచర్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లాంటివి లేకపోయినా, పాఠ్యపుస్తకాలు లేకపోయినా మనం స్కూల్స్ నడిపిస్తున్నామని నివేదిస్తే మనం కూడా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లోకి ఎక్కగలుగుతాము.

(అంతరాయం )

SRI C. DAMODAR RAJA NARASIMHA: I again reiterate the stand of the Government. We will call for a meting Not once number of ties. We take the suggestions and advices and we will definitely see tht the standards of the education including basic facilities are provided at the earliest.

## ప్రభుత్వ బిల్లులు

## 2007, ఆంధ్రప్రదేశ్ ఆరాధన లేదా ప్రార్థనా స్థలాలలో అన్యమత ప్రచార నిషేధం బిల్లు

శ్రీ జె.రత్నాకర్ రావ్: గౌరవనీయులైన ఛైర్మన్ గారూ, ఆంధ్రప్రదేశ్ ఆరాధన లేదా ప్రార్థనా స్థలాలలో అన్యమత ప్రచార నిషేధం బిల్లు2007ను సభ పరిశీలన కోసం సమర్పించడానికి తమరి అనుమతి కోరుతున్నాను.

MR.CHAIRMAN: Motion moved. Now discussion on consideration

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ ఎండోమెంట్‌శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన L.A.Bill No.11/2007 పవిత్ర ప్రార్థనా స్థలాలలో అన్యమత ప్రచారాన్ని నిషేధిస్తూ తెచ్చిన బిల్లును తెలుగుదేశం పార్టీ తరఫున మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్క భారతీయునికి తాను నమ్మిన మతాన్ని అనుసరించడానికి, పాటించడానికి, ప్రచారం చేసుకోవడానికి హక్కుంది. అయితే ఇది ఇతర మతాల వారిని కించపరడానికి, ఇబ్బంది పెట్టడానికి వీలులేని పద్ధతుల్లో జరగాలి. పవిత్ర ప్రార్థనా స్థలాలలో అన్యమతాలను ప్రచారం చేసినట్లయితే అక్కడి ప్రశాంతతకు భంగం వాటిల్లుతుందన్న దానిని ఆసరాగా చేసుకొని ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లు అర్థవుతుంది. ఇటీవల తిరుపతి పుణ్యక్షేత్రంలో ఆవిధంగా చేసినప్పుడు తీవ్ర నిరసనలు వస్తే అలాంటివి జరగకుండా ఈ బిల్లును తీసుకురావడం ద్వారా అలా చేసిన వారికి మూడు నెలల జైలు శిక్ష లేదా ఐదు వేల రూపాయల జరిమానా లేదా రెండూ విధించే విధంగా తీసుకొచ్చిన ఈ బిల్లు వలన ఇతర మతాల వారిపట్ల కక్షసాధింపు కోసం దుర్వినియోగం చేయకుండా వుండే రీతిలో అమలుచేయాల్సిన అవసరముంది. మన దేశంలో ఒక మసీదు ప్రాంతంలో ఇతర మతాలకు చెందిన ఊరేగింపులు వెళ్లేటప్పుడు నినాదాలు, మైకులు ఆపుచేసి సంయమనం పాటిస్తున్న విధంగానే హిందువుల దేవాలయాలు కాని చర్చిలు కాని వున్న ప్రాంతాల గుండా వెళ్లే వాటి విషయంలో కూడా అలాంటి సంయమనం పాటించే విధంగా చట్టం చేసే అవకాశాన్ని పరిశీలించాలి. ఎందుకంటే ఇది కోట్లాది భారతీయులకు సంబంధించిన సున్నితమైన సమస్య కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరమున్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రెడ్డప్ప రెడ్డిః అధ్యక్షా, భారత రాజ్యాంగం మన దేశాన్ని సెక్యులర్ దేశంగా ప్రకటిస్తూ దాని వల్ల కొన్ని హక్కులు కూడా ప్రసాదించింది. హక్కులున్నప్పుడు కొన్ని డ్యూటీస్ కూడా వుంటాయి. కాబట్టి వాటిని కూడా పాటించాల్సిన అవసరముంటుంది. మన భారత రాజ్యాంగం ప్రతి ఒకరికి మతపరమైన హక్కులు కల్పించింది. దాని వల్ల ఎవరికి వాళ్లు తాము నమ్మిన మతాన్ని ఆచరించడానికి, ప్రచారం చేసుకోవడానికి అవకాశమున్నది. అలాంటివి మైదానాల్లోనూ ఇతర ప్రదేశాల్లోనూ చేయవచ్చు కాని ఇతర మతాలకు సంబంధించిన ప్రార్థనా స్థలాలలో, వేరే మతానికి చెందిన ప్రజలున్న చోట కాని చేయడానికి వీలు లేదు. అయితే ఇటీవల తిరుమలలో బస్సు దిగుతున్న భక్తులకు మరియు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోనూ ఇతర మతాలకు చెందిన వారి కరపత్రాలను పంచడం, అదేవిధంగా తిరుమల నివాస ప్రాంతాలలో కూడా ఆ మతానికి చెందిన సింబల్స్‌ను చెట్లకు పెయింట్ చేయడం వంటివి మన సెక్యులరిజానికి భంగకరం. అలాంటి చర్యలు సిక్‌మైండెడ్‌నెస్ మరియు ఫెనాటిక్స్ గలిగిన వారు చేస్తారు. అలాంటి యాక్టివిటీస్‌ను అరికట్టడానికి తీసుకొచ్చిన ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

మ.1-00

రెండోది, ఇటువంటి చట్టానికి ఎటువంటి ఆస్కారం ఉన్నా కొన్ని రాజకీయ పక్షాలు మతానికి ఓనర్‌గా భావిస్తూ దుష్ప్రచారమే వారి అజెండాగా ఉన్న ఈ రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయాలను ఆస్కారం చేసుకొని వారు కూడా కొన్ని సృష్టించవచ్చు. కాబట్టి ఇటువంటి కార్యక్రమాలన్ని అరికట్టడానికి ఇలాంటి చట్టం చాలా అవసరమని నేను భావిస్తూ, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

శ్రీ కె.దిలీప్‌కుమార్ః అధ్యక్షా, మా పార్టీ తరపున మేం ఈ బిల్లును సమర్థిస్తున్నాం.

శ్రీ విటాపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఈ బిల్లును మేం కూడా బలపరుస్తున్నాం. గౌరవసభ్యులు కొందరు తిరుమలలో అన్య మత ప్రచారం జరిగినట్లు చెప్పిన అంశాలలో కొంత వివాస్పదం ఉంది. గోడల మీద రాసినట్లుగా, సింబల్స్ వేసినట్లుగా ఉన్నవారిని పట్టుకోవడం జరిగింది. వారిని ఇంటరాగేట్ చేసిన తరువాత భిన్నమైన రిపోర్టు వచ్చింది. అట్లాగే అన్యమత ప్రచారం చేస్తున్నట్లు అనుమానించబడిన వ్యక్తులను పట్టుకొన్నప్పుడు కూడ ఒక పథకం ప్రకారం కావాలని గందరగోళం సృష్టించేందుకు కుట్రపూరితంగా జరిగిందే తప్ప వాస్తవంగా అన్యమత ప్రచారం జరగలేదని నా అభిప్రాయం. దీనిని దృష్టిలో పెట్టుకొనాలి. ఈ బిల్లు ఎంతో న్యాయమైనది. ఈ బిల్లును అడ్డుపెట్టుకొని కొందరు సమస్యలు సృష్టించకుండా చూడాలి. మాటి మాటికీ విద్యాసంస్థల్లో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఉదాహరణకు తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అన్యమత ప్రచారం పెద్ద సమస్యగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకొని మత చాంధసులు దీనిని ఒక ఆయుధంగా ఉపయోగించుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె.ఆర్.అమోస్: అధ్యక్షా, ఈ బిల్లును పూర్తిగా నేను సమర్థిస్తున్నాను. తిరుపతి పవిత్రతకు ఎవరు భంగం కలిగించినా దానిని మాత్రం ఖండించాల్సిందే. కానీ ఇక్కడ ఇంతకు ముందు వక్తలు చెప్పినట్లు తిరుపతి వెంకట రమణుడి మీద భక్తిశ్రద్ధలతో శ్రీమతి సోనియా గాంధీగారు స్వామివారిని దర్శించుకుని పూజలు కూడా చేశారు. రాజశేఖరరెడ్డిగారు ఎంత విలువలను పాటిస్తున్నారో మనకు తెలుసు. బ్రహ్మోత్సవాలకు గానీ, వేరే దేవాలయాలలో గానీ కార్యక్రమాలలో వారు ఏ విధంగా పాల్గొంటున్నారో దానికి నిదర్శనం. మన రాష్ట్రంలో సెక్యులర్ భావాలు కలిగిన నాయకత్వం, ప్రభుత్వం గానీ ఉంది కాబట్టి దానిని ఎవరూ దానిని హరించకుండా ఉండాలి. ఇక్కడ నేను రెండు, మూడు విషయాలు చెప్పాల్సినవి ఉన్నాయి. తిరుపతి పుణ్యక్షేత్రానికి సంబంధించి ఇంతకు ముందు చెప్పినట్లు అక్కడ క్రిస్టియన్ మతం వారు కరపత్రాలు పంచారని ప్రచారం జరిగింది. దానిని ఎవరు కూడా హర్షించరు. ఏ క్రిస్టియన్ మతస్తుడైనా దేవుడు ఒక్కరే అనే నమ్మకంతో ఉంటారు కాబట్టి ఈ బిల్లువలన క్రిస్టియన్ చర్చిలకు గానీ, ముస్లింల మసీదులకు గానీ దీని వలన ఎఫెక్ట్ అవుతుంది కాబట్టి మసీదు ప్రాంతంలో ఎవరు డిస్టర్బ్ చేసినా వారికి కూడా దీనివలన ఎఫెక్ట్ అవుతుంది కాబట్టి దానిని కూడా దృష్టిలో పెట్టుకొని మసీదు పవిత్రతకు గానీ, చర్చి పవిత్రతకు గానీ భంగం కలగరానందున వాటిని కాపాడాల్సిన అవసరముంది. కావున దానికి కావలసిన సవరణ తీసుకరావలసిన అవసరముంది కావున చేయవలసిందిగా కోరుతున్నాను. హరేకృష్ణ సంఘంవారు మంత్రం పఠించుకుంటూ కరపత్రాలు ఏవిధంగా ఇస్తారో, క్రిస్టియన్లు కూడా నార్మల్‌గా చర్చిల ద్వారానే కాకుండా వారు కూడా ప్రేయర్ మీటింగ్స్ చేస్తుంటారు. అటువంటి వాటికి freedom of religion, freedom of profession ఉంది కాబట్టి దానిని కూడా ఈ బిల్లు పరిధిలోకి రాకుండా వారికి స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరంముంది. కలోనల్ ఎలిమెంట్స్ వచ్చి చాలావరకు డిస్టర్బ్ చేస్తుంటారు. హైదరాబాదులో మత సామరస్యం దెబ్బతిని మత కలహాలు రావడం మనం చూస్తుంటాం. అటువంటి కమ్యూనల్ ఆర్గనైజేషన్స్‌ను, పార్టీలను ప్రోత్సహించకుండా ఉండాలంటే దీనికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. కేవలం తిరుపతి పుణ్యక్షేత్రంలోనే కాకుండా ఏ దేవాలయం దగ్గరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘించినచో చట్టం ప్రకారం ఏ విధంగా ఫైన్ ఉంటుందో బోర్డులు పెట్టినచో బాగుంటుందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు రఘునాథరెడ్డిగారు, దిలీప్‌కుమార్‌గారు, సుబ్రహ్మణ్యంగారు, అమోస్‌గారు చాలా మంది బిల్లును బలపరచినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నాను. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. ఏ ఇతర మతానికి సంబంధించిన వారినీ

ఇబ్బంది పెట్టే కార్యక్రమం కాదు.  ఇది కేవలం ఆయా ప్రార్థనా స్థలాల బౌండరీ వరకే పరిమితం తప్ప బయట ఎక్కడైనా ప్రచారం చేసుకోవచ్చు, నిషేధం ఏమి లేదు.  ఎవరి మత సంస్థల పరిధిలో వారు ప్రచారం చేసుకుంటే తప్పు ఏమీ లేదు.  దయచేసి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is :

"That the Andhra Pradesh Propagation of other religion in the places of worship or prayer (Prohibition) Bill, 2007 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 - 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE :**

MR. CHAIRMAN: The question is :

" That Clauses 2 - 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2 - 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI RATNAKAR RAO JUVVADI : Sir, I beg to move:

" That the Andhra Pradesh Propagation of other religion in the places of worship or prayer (Prohibition) Bill, 2007 be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is :

" That the Andhra Pradesh Propagation of other religion in the places of worship or prayer (Prohibition) Bill, 2007 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR. CHAIRMAN :  The papers to be laid and to be placed are deemed to have been laid and placed on the table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

1. A copy of the 43rd Annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2003-2004 in compliance with Sec. 619 (2) of the Companies Act, 1956.

2. A copy of the 34th Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited for the year 2003-2004 in compliance with Sec. 619 A(3) of the Companies Act, 1956.

## సభా సమక్షంలో పెట్టబడిన పత్రములు

1. Copies of the guidelines on the number of beneficiaries who have been provided financial benefit under CMRF from 1995 to 2003 in pursuance of an Assurance given while answering LCQ No. 23(Starred ) on 20-07-2007.

2. A copy of the Statement showing the Department- wise and category-wise details of the employees of Telangana and other than Telangana Regions working in Secretariat in pursuance of an Assurance given while answering LCQ No. 41 (starred on 20-7-2007)

## ప్రకటన

## ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి, ప్రభుత్వ రంగ సంస్థల సమితీలకు 2007-08 సంవత్సరానికి గాను కొంతమంది శాసన పరిషత్తు సభ్యుల ఎన్నిక గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that the following Members are duly elected to the Committee on Public Accounts, Committee on Estimates, and Committee on Public Undertakings from Legislative Council for the financial year, 2007-2008 :

I. COMMITTEE ON PUBLIC ACCOUNTS

1. Smt. M. Lakshmi Devi
2. Sri K. Bapi Raju
3. Sri P. Govardhan Reddy
4. Sri Ch. Sudhakar Rao
5. Sri D. Rami Reddy

II. COMMITTEE ON ESTIMATES

1. Sri S. Basava Punnaiah
2. Sri G. V. Seshu
3. Sri N. Rajalingam
4. Sri N. Chinna Rajappa
5. Sri R. Satyanarayana

III. COMMITTEE ON PUBLIC UNDERTAKINGS

1. Sri Paladugu Venkata Rao
2. Sri M. Manik Rao
3. Sri P. Ranga Rao
4. Sri A. Revanth Reddy
5. Sri B. Mohan Reddy

(Interruption)

MR. CHAIRMAN : Please come in proper form.

SRI B. KAMALAKAR RAO : I have already put the question. This is related to short notice question.

MR.CHAIRMAN : I will discuss with you in my Chamber. Now we are in Non Official Resolution. Thursday is meant for it.

మ.1.10

## అనధికార తీర్మానములు

SRI JALLI WILSON : Sir, I beg to move:

" That this House recommends to the Government to constitute assignment Committees at Mandal level with representatives of all political parties to distribute surplus lands to landless poor and to provide loan facilities for cultivation in order to crate employment to rural youth in the State."

" That this House recommends to the Government to take necessary steps to amend the Andhra Pradesh Land Ceiling Act, 1975 to distribute cultivable and all types of lands to the eligible poor in the State."

" That this House recommends to the Government to bring a comprehensive Legislation for agricultural labour in the State in order to provide them minimum wages, employment guarantee and other facilities."

" That this House recommends to the Government to grant clemency to life imprisonment prisoners who had completed five years of imprisonment including remission period by 1-11-2006 in view of the Golden Jubilee Celebrations of the State in accordance with the policies adopted by the previous Governments."

MR. CHAIRMAN : Non Official Resolutions moved.

SRI K.R. AMOS : Sir, I beg to move:

" That this House recommends to the Government to establish Wool Board in the State for development of wool industry."

MR. CHAIRMAN : Non Official Resolution moved.

## లఘుచర్చ

## జీవో ఎం.ఎస్.నెం. 34 గురించి

MR. CHAIRMAN : Now, will take up short discussion on G.O.Ms.No.34.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, జి.ఓ. 34 మీద షార్ట్ డిస్కషన్ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుంటుంది. కాబట్టి ఏదైనా అవకాశం ఉంటే హౌజ్‌కు రమ్మనమని చెపుతారా?

(అంతరాయం)

ముఖ్యమంత్రి రావాలి. ఎందుకంటే, ఇంత పెద్ద ★★* మోసంలో తనది ప్రధాన పాత్ర కాబట్టి ఆయన రావాలి.....

(పాలకపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం. మోసం అనే పదాన్ని విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేయసాగారు)

(ఈ దశలో డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డిప్యూటీ ఛైర్మన్ : మీరు దయచేసి కూర్చోండి.

(మోసం అనే పదాన్ని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ.సభ్యులు డిమాండ్ చేయసాగారు)

శ్రీ రేవంత్ రెడ్డి : ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకుంటున్నాను సార్.

(రికార్డుల నుండి తొలగించాలని గౌ.సభ్యులు డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : మోసం అనే పదాన్ని రికార్డుల నుండి తొలగించడమయింది.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి : అధ్యక్షా, 2007, ఫిబ్రవరి 9వ తేదీన జి.ఓ. 34 జారీ అయింది. రాష్ట్రంలో ఉండే అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టుల కింద డ్రిప్ ఇరిగేషన్ అండ్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ జరగాలన్నది ఈ జి.ఓ. ముఖ్యోద్దేశం. ఇంతకు ముందు ప్రభుత్వం ఈ రాష్ట్రంలో మొత్తం ఎన్నయితే ప్రాజక్టులు తెచ్చిందో, ఆ ప్రాజక్టుల కింద వ్యవసాయం జరగడానికి 10 వేల ఎకరాలకు ఒక టిఎంసి నీటిని కేటాయించాలనే పద్ధతిలో రాష్ట్రంలో ప్రాజక్టులకు నీరు కేటాయించడం జరిగింది. అయితే ఈ జి.ఓ. ప్రకారం రాష్ట్రంలో ఎన్నయితే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టులున్నాయో వాటి కింద ఒక టిఎంసి నీటితో 15 వేల ఎకరాలు వ్యవసాయం జరగాలని ఆదేశించడం జరిగింది. ఒక పక్కన ఈ ప్రభుత్వం ఏమి చెపుతున్నది అంటే ఈ జి.ఓ. ప్రకారం ఎక్కడయితే 15 వేల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందో ఆ ఆయకట్టును పెంచుతామని ఓరల్‌గా చెపుతున్నారు కాని దాని సంబంధించినంతవరకు ఎటువంటి ఆర్డర్స్ ఇవ్వలేదు. రెండో ప్రక్కన, ఈ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంతంలో అదనంగా 50 లక్షల ఎకరాలను ఆయకట్టు పరిధిలోకి తీసుకుని వస్తానని ప్రకటించిందో, ఆ 50 లక్షల ఎకరాల్లో 45 లక్షల ఎకరాల ఆయకట్టు మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ కిందే ఉంది. ఈ 45 లక్షల ఎకరాలకు ఇంతకు ముందు నీటి కేటాయింపులు ఏవయితే జరిగాయో, ఆ నీటి కేటాయింపుల ప్రకారం పది వేల ఎకరాలకు ఒక టిఎంసి చొప్పున కేటాయించారు. ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జి.ఓ. ప్రకారం ఆయకట్టును ఒక టిఎంసికి 15 వేల ఎకరాల చొప్పున పెంచుతామని చెప్పారు. దాని ప్రకారం, ఉదాహరణకు భీమా ప్రాజక్టు తీసుకుంటే, దీని కింద రెండు లక్షల ఎకరాలకు 20 టిఎంసిల నీళ్లు కేటాయించడం జరిగింది. నెట్టంపాడుకు కూడా 20 టిఎంసిల చొప్పున నీళ్లు కేటాయించి రెండు లక్షల ఎకరాలకు ఆయకట్టును అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. అయితే ఈ జి.ఓ.ను జారీ చేసి ఆరు నెలలు దాటిపోయింది. ఇంతవరకు ఆ ప్రాజక్టుల కింద ఆయకట్టు పెంచలేదు. అంటే ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటంటే, 15 వేల ఎకరాల ప్రకారం ఒక టిఎంసిని నీటిని కనుక తీసుకుంటే, ఆ భీమా ప్రాజక్టు కాని, నెట్టంపాడు ప్రాజక్టు

* Expunged as order by the Chair.

కాని పదమూడున్నర టిఎంసిల నీళ్లు ఇస్తే సరిపోతుంది. అంటే ఈ రకంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చేసే ఆయకట్టుకు నీటి కేటాయింపులు తగ్గించి, ఆ మిగులు నీటిని ఎక్కడకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

రెండవది, ప్రపంచంలో ఎక్కడా డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ కింద ఆహారధాన్యాలు పండించిన దాఖలాలు లేవు. ఈ పద్ధతిలో కేవలం కాయగూరలు, పండ్ల తోటలు మాత్రమే పెంచుతారు. అంతే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా కాల్వల ద్వారా సాగునీరు ఇవ్వలేని ప్రాంతాల్లోనే డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ జరగాలని ఉంది. మరి ఈ రోజు కాల్వల ద్వారా, ప్రాజక్టుల ద్వారా నీళ్లు ఇవ్వగల్గిన ప్రాంతాల్లో కూడా ఈ డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నది? మీరు రికార్డులు చూడండి అధ్యక్షా, దేశం మొత్తం మీద ప్రాజక్టుల కింద పండించిన ఆహారధాన్యాల పంటలో ఒక్క శాతం కూడా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ కాని లేదు. ఎందుకు ఈ ప్రాంతంలో 50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు కేటాయిస్తే, అందులో 45 లక్షల ఎకరాలను డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ కిందకు తీసుకొని రావాలనుకుంటున్నారు? ఈ జి.ఓ. వల్ల తెలంగాణ ప్రాంతమంతా ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది.

ప్రభుత్వం చెపుతున్నది ఏమిటంటే, ప్రయోగాత్మకంగా మొదట ఏఎమ్ఆర్ ప్రాజక్టు కింద తుంపర్ల సేద్యం అమలు చేస్తామని, దీన్నొక పైలట్ ప్రాజక్టుగా తీసుకుంటున్నామని, అక్కడ విజయవంతం అయితే, మిగతా ప్రాజక్టుల కింద కూడా చేపడతామని. వ్యవసాయ అవసరాల కోసం ఇ.పి.సి. పద్ధతిలో ఏవయితే ప్రాజక్టులు చేపట్టారో వాటి కింద పిల్ల కాల్వలు, బ్రాంచ్ కాల్వలు తవ్వడానికి కంట్రాక్టు పనులు అప్పజెప్పారు. అయితే ఇప్పుడు ఈ జి.ఓ. ప్రకారం పిల్ల కాల్వలు తవ్వవలసిన అవసరం లేదు. కాని మీరు ఇచ్చిన కంట్రాక్టుల ప్రకారం కంట్రాక్టర్లు ఇప్పటికే వర్క్స్ ఎగ్జిక్యూట్ చేస్తున్నారు. మరి అటువంటప్పుడు నిధులు ఏ రకంగా తగ్గిస్తారు? ఆ కాల్వల్ని తవ్విస్తారా? గ్రామాల్లో ఎక్కడ చూసినా తాగే నీళ్లు తీసుకోవడానికి హ్యాండ్ పంపులు ఉపయోగిస్తారు. వాటిని రిపేరు చేయించే పరిస్థితే లేదు ఏ ప్రభుత్వం అయినా. అటువంటప్పుడు ఈ 50 లక్షల ఎకరాలకు స్ప్రింక్లర్స్ పెడితే, వాటికి రిపేర్లు వస్తే ఎలా? వాటిని బాగు చేసే మెకానిక్‌లు ఎక్కడైనా ఉన్నారా? ఈ రకంగా ఈ ప్రభుత్వం కంపెనీలతో టై అప్ పెట్టుకుని ఇవన్నీ చేస్తున్నది. దాని వల్ల అసలు రైతులకు మేలు జరుగుతుందా? ఆహారధాన్యాలు పండించని ప్రాంతంలో ఎక్కడైనా కాయగూరలు, పండ్ల తోటలు పెంచుకునే పరిస్థితులు ఈ రాష్ట్రంలో కాని, దేశంలో కాని ఎక్కడైనా ఉన్నాయా?
మ.1.20

అధ్యక్షా, ఇది కాకుండా, ఈ ప్రభుత్వం అన్ని నీటి కేటాయింపులు తగ్గించి ఎక్కడ చేస్తోంది? పోలవరం ప్రాజెక్ట్ క్రింద 3,800 ఎకరాలకుగాను 1 టియంసి కేటాయిస్తున్నారు. నీటి కేటాయింపు కాలువల ద్వారా కేటాయించే దానిలో డ్రిప్ ఇరిగేషన్‌అని అన్నారు. నీటిని ఆదా చేయడం ప్రభుత్వ ఉద్దేశ్యం అయితే, ఒక లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఎందుకు ఈ పథకం అమలుచేస్తారు. కాలువ ద్వారా నీరు ఇస్తున్న పోలవరం, మిగతా ప్రాజెక్టుల క్రింద నీటిని ఎందుకు ఆదా చేయడం లేదు. ప్రభుత్వం జీ.ఓ., తయారుచేసిన ముఖ్యోద్దేశ్యం కొన్ని ప్రాంతాలను నష్టపరచే, ఆప్రాంతాల మీద కక్ష సాధింపు చర్యగా ఉంది. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రను అభిమానించి 90 శాతం ఓటు వేస్తే, కాంగ్రెస్ పార్టీ కాటేసే పరిస్థితి ఉంది. జీ.ఓను తప్పకుండా రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాంత రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

దీనికి మంత్రిగారు చేస్తాను, చూస్తానుఅని చెప్పడం కాకుండా స్పష్టంగా ఈ ఉత్తర్వును రద్దు చేస్తారాఅని కోరుతున్నాను. రద్దు చేసే విధంగా మంత్రిగారు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాను.

డా. ఎం.వి. రావుః అధ్యక్షా, నాకు పాలిటిక్స్ తెలియదు. శాస్త్రీయపరంగా నేను చెప్పేదేమంటే, భారతదేశంలో ఆహారపరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది. బాగా వృద్ధి చేయాలి. ప్రధానమంత్రి మన రాష్ట్రానికి వస్తున్నారు. అన్నింటికన్నా ముందు నీటి సదుపాయం బాగా ఉండాలి. భారత ప్రభుత్వం ఒక టాస్క్‌ఫోర్స్‌ని అపాయింట్ చేసింది. 2004లో ఆ టాస్క్‌ఫోర్స్‌రిపోర్ట్ వచ్చింది. దాని ప్రకారంగా, షుమారు 6.90 కోట్ల హెక్టార్ల డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ పెట్లాలనీ, అందులో రిపోర్ట్ ప్రకారంగా స్పష్టంగా చెప్పారు. కాని ఇప్పటివరకూ 20 లక్షల హెక్టార్లకు నీటి సదుపాయం డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఇస్తున్నాము. ఈ ప్రాజెక్టుల డిస్ట్రిబ్యూషన్ నల్గొండ జిల్లా నుండి చేస్తున్నారంటే, In the present crisis of agriculture in the country where water plays an important role any attempt to save water and use of its efficiency for increasing productivity and production of agriculture should be looked into. 80% of water in India is utilised for agriculture with the joint needs of industries and civic societies. There is a great need to save water for agriculture and for other activities. The experimental data indicates that micro irrigation not only saves water but also improves the water use efficiency and fertilizer use efficiency. Although it is mostly used for horticultural crops like vegetables, fruits etc., but Government of India also sanctioned under the technology machines on cotton corn, pulses etc., under the micro irrigation system. The task force appointed by Government of India gave a report in 2004 according to which there is a potential to bring about 9 million hectares under micro irrigation. At present we have only 2 million hectares. Since water is going to be very critical for our society in the future, any attempt to save water should be looked into.

As a Scientist I support micro irrigation.

డా. కె. నాగేశ్వర్ః ఇది మైక్రో ఇరిగేషన్అని కాదు. ఇక్కడ తెలంగాణా ప్రజల భావం ఉంది. నీటివనరుల విషయంలో అన్యాయం జరుగుతోంది. చారిత్రకంగా అన్యాయం జరుగుతుందనే భావన ఉంది. ముఖ్యంగా జి.ఓ.ఎం.ఎస్.నెం:34 కన్నా ముందు తెలియచేయవలసినది, కృష్ణా నదీ జలాలలో తెలంగాణా వాటా ఎంత? తెలంగాణా ప్రజలకు ఎంత కేటాయిస్తున్నారు? రాబోయే ప్రజలకు ఎంత కేటాయిస్తున్నారు? గోదావరీ నదీ జలాలలో తెలంగాణా వాటా ఎంత? గ్రావిటి ఫోర్స్‌తో తెలంగాణాలో ఎన్ని ఎకరాలు పండించడానికి అవకాశం ఉండి ప్రాజెక్టులు కట్ట లేదు. నిపుణులు చెబుతున్నారు. సిద్ధేశ్వరం దగ్గర ప్రాజెక్ట్ కడితే తెలంగాణా ప్రాంతం మొత్తానికి గ్రావిటీతో వస్తుందన్నారు. ఇది ఎంత వరకూ నిజం? తెలంగాణాకి గ్రావిటి ద్వారా వచ్చే ప్రాజెక్టు నీరు రాకుండా చేసి, ఇప్పుడు ఇలా చెబుతున్నారు. ఇటువంటి అపోహలు తెలంగాణా ప్రజలకు అనేకం ఉన్నాయి. వాటిని తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మహబూబ్‌నగర్‌లో జూరాల ప్రాజెక్ట్‌క్రింద 18 టియంసి కేటాయిస్తే, 7 టియంసి కూడా వాడడం లేదు. ఆర్‌డిఎస్ క్రింద 16 టియంసి కేటాయించి దాదాపు 7 టియంసి కూడా వాడడం లేదు. జూరాల ఆర్‌డిఎస్ క్రింద మాకు దాదాపు 34 టియంసి నీరు నష్టపోయాము. దీని మీద సమగ్రంగా నివేదిక ఇవ్వండి. ఆ తరువాత ఏమయినా చర్చించండి.

(అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: నాగేశ్వర్‌గారూ దయచేసి కూర్చోండి. నేను ఇందాక మిమ్ములను పిలవలేదు. పువ్వాడ నాగేశ్వరరావుగారిని పిలిచాను. అయినా మీరు నిలబడ్డారు కాబట్టి మీ గౌరవాన్ని నిలబెట్టి, కొన్ని నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను.

మ.1.30

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: దీనిని మేమంతా, అపోజిషన్ పార్టీల ఫ్లోర్ లీడర్స్ మీ ఛాంబర్స్‌లో చర్చ జరిగినప్పుడు ఈ జీ.ఓ. 34, ఈ రోజున్న రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో నీరు వృధా కాకుండా, వ్యయసాయానికి ఇతర తోటలకు, పండ్లతోటలకు ఉపయోగించడానికి I am not against the drip irrigation or sprinkle irrigation ఒక ప్రత్యేకమైన పరిస్థితిలో మనమున్నాము. జలయజ్ఞం ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తరువాత కొన్ని లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని దీని వెనక కృష్ణా, గోదావరి, అనుసంధానాలు ఇమిడి ఉన్నాయి. సముద్రంలో వృధాఅయ్యే నీరు యుటిలైజ్ చేయడానికి ఏ ప్రాంతానికయినాసరే, నేను వ్యతిరేకం కాదు. ఏప్రాంతానికయినా, ఏది పరీవాహక ప్రాంతం ఉందో, గోదావరి 66.6 శాతం ఉత్తర తెలంగాణా ద్వారా ప్రవహిస్తుంది. ఉత్తర తెలంగాణా 5 జిల్లాల్లో నీరు ఇవ్వకుండా ఉంటే, ఇబ్బందికర పరిస్థితి వస్తుంది. లిఫ్ట్స్ విషయం చూస్తే, దేవాదుల, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, ఏఎమ్ఆర్., లిఫ్ట్స్‌క్రింద నూరు శాతమని ఉత్తర్వులో ఉంది. స్ప్రింక్లర్స్,డ్రిప్ ఇరిగేషన్ వాడాలని ఉంది. ఇన్ ప్రిన్సిపల్ నాకు అభ్యంతరం లేదు. ఇతర ప్రాంతాలలో 1టియంసి., 10,000 ఎకరాలకు అయితే, ఇక్కడ 1 టియంసి 17,000 ఎకరాలకు అని ఉంది ఇది కొద్దిగా అసంతృప్తిగా ఉంది. ఈ విధంగా ఉంటే ఈనాడు ఈ రాజకీయ పరిస్థితుల్లో వాదాలు, ప్రత్యేక వాదాలు వస్తున్నాయి. ఈ ప్రాంత ప్రజలను సాటిస్‌ఫై చేయాలి. ఏ ప్రాంతంలో ఏ నది ప్రవహిస్తుందో, ఆ నదీ పరీవాహక ప్రాంతాలను సాటిస్‌ఫై చేయాలి. వరద నీరుఎక్కడున్నా ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లి సేద్యం చేయడానికి అభ్యంతరం లేదు. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, హార్డ్ అండ్ ఫాస్ట్‌గా లేమన్నారు. పిల్ల కాలువలు త్రవ్వడానికి ఇబ్బంది లేదు. రైతుకు ఇష్టం వచ్చినప్పుడు పెట్టుకోండని చాలా విశాల భావంతో అన్నారేమో అనే అభిప్రాయంతో ఉన్నాము. Let the G.O be issued changed accordingly ఇప్పుడు ఖచ్చితంగా, 100 శాతం డ్రిప్ ఇరిగేషన్ ఉండాలనే ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీకి రైతులు ఆందోళనలో ఉన్నారు. మా ప్రాంతాన్ని నిలబెడతారన్నారని వారికి కొంత రిలీఫ్ ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ ఇలా, నాకు కొంత వరకూ అర్థమయింది. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఏదయితే హామీ ఇచ్చారో, హార్డ్ అండ్ ఫాస్ట్‌గా కాకుండా, రైతు కావాలన్నప్పుడు డ్రిప్ పెట్టుకోవాలి. పిల్ల కాలువ కావాలంటే, త్రవ్వి పెట్టుకోవాలి. అలా కానట్లయితే, ఇలా అయితే రాష్ట్రం అల్లకల్లోలం అయ్యే పరిస్థితి ఉంది. కొద్దిగా వెసులుబాటు ఇచ్చే విధంగా రైతు కావాలన్న పద్ధతిలో నీరు తీసుకువెళ్లడానికి ఏదైనా అమెండ్‌మెంట్ పెడితే మేము పూర్తిగా దానిని సపోర్ట్ చేస్తాము. లేకుంటే అది మారే వరకూ ఇబ్బందికరమయిన పరిస్థితి ఉంది. We are guided by certain principles. నేను కోరేదేమంటే, ఏదయితే ముఖ్యమంత్రిగారు చెప్పారో దానికి అనుగుణంగా జీ.ఓని సర్దుబాటు చేయడానికి అంగీకరిస్తే, We will also be part and parcel of it.

శ్రీ కె. దిలీప్‌కుమార్: అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నేను ఐదారురోజుల నుండి అడుగుతున్నాను. నాకు 10 నిమిషాలు ఇవ్వండి. పువ్వాడ నాగేశ్వరరావు, డా. ఎం.వి.రావుగార్లు చెప్పినట్లు Micro Irrigation is an acceptable one. 20 నుండి 25 శాతం సేవింగ్ ఉంటుందని చాలా మంది చెప్పారు. వాస్తవమే. ఏ ప్రాంతాన్ని ఈ సూక్ష్మ సేద్యం క్రిందకు తేవాలన్నదే

ప్రధానమైన ప్రశ్న. జీ.ఓ. 34లో మాకున్న భయాలు ఏమంటే, ఇందులో ఏదైనా హిడెన్ అజెండా దాగి ఉందేమో? 10,000 ఎకరాలకు 1 టియంసి గతంలో ఇస్తామని రకరకాల లిఫ్ట్ ఇరిగేషన్‌కి రాయలసీమ, తెలంగాణా ప్రజలకు కానివ్వండి, గతంలో 10,000 ఎకరాలకు 1 టియంసి ఇస్తామన్నారు. ఈ రోజు 15,000 ఎకరాలకు 1 టియంసి నీరు ఇస్తామన్నారు. 1/3 వవంతు వాటర్ అలొకేషన్ తెలంగాణాకి తగ్గిస్తారేమోనని, ఇందులో హిడెన్ అజెండా ఉందనే భయం మాకుంది. బయట రకరకాల ఏజెన్సీల ద్వారా ఒక్కో ఎకరానికి దాదాపు రు.55,000 ఈ రోజు లిఫ్ట్ ఇరిగేషన్, స్ప్రింకలర్ ఇరిగేషన్ అవసరమని అన్నారు. రు.55,000లలో 30 శాతం డబ్బులు రైతుల చేత కట్టిస్తారేమో? ఇప్పటికే రైతు పేదవాడు, పెట్టుబడి పెట్టలేని పరిస్థితి, మళ్లీ ఈ భారం పెడుతున్నారేమో? అనుమానాలకు తావు ఇచ్చేటట్లుగా, 100 శాతం నిన్న మొన్న పేపర్లో చెప్పారు. మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఇష్టం ఉంటే, ఆప్షనల్ అంటున్నారు. ఈ కంపెనీలు మాకు తెలియవు. సూక్ష్మ సేద్యం పనులు కూడా, రైతు పొలం వరకూ , ఇన్వెస్టిగేషన్, డిజైన్, సర్వే మొదలైనవి ఉన్నాయి. ఏఎంఆర్‌లో 11 కంపెనీలు,దేవాదులలో 5 కంపెనీలు, ఏఎంఆర్‌పిలో 25,000 ఎకరాలు, గోదావరి పాలిమర్స్‌లో 13,000 ఎకరాలు, గుట్పా ఇరిగేషన్‌కి 5,000 ఎకరాలు ఈ విధంగా ఆల్‌రెడి అప్పచెప్పారనే విషయం పేపర్లో చదివాము. దానినిబట్టి మైక్రో ఇరిగేషన్ ఈ ప్రాంత ప్రజలకు మైక్రో ఇరిటేషన్‌లాగా ఉంది. ఈ ప్రాంతంలో సూటబుల్‌గా ఏదైనా పైలెట్ ప్రాజెక్ట్ క్రింద టేకప్ చేస్తున్నామా? ఒకవేళ అలా పైలెట్ ప్రాజెక్ట్ క్రింద టేకప్ చేస్తే, 500 ఎకరాలకు, 1000 ఎకరాలకు లిమిట్ చేసి దాని ఫలితాన్ని పరిశీలించిన తరువాత జనరల్ జీ.ఓ., ఇస్తే బాగుంటుంది. అయితే జీ.ఓలో ఒకో చోట పైలెట్ ప్రాజెక్ట్ అంటున్నారు. చివరి పేజీలో అప్షనల్ అంటున్నారు. జీ.ఓలో ఆంబిగ్విటి ఉంది. జీ.ఓలో ప్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ ఉండాలి, రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ ఎలా?

( అంతరాయం )

డాక్టర్ రావుగారు చెప్పారు. కాబట్టి చెప్పాలనుకుంటున్నాను. ఎప్పుడో మూడు సంవత్సరాల కిందట ఏఎమఆర్‌పి., ఐదు సంవత్సరాల క్రిందట దేవాదుల అగ్రిమెంట్స్ చేశారు. కాంట్రాక్ట్ ఇచ్చారు. ఎంఓయు., కుదుర్చుకున్నారు. ఆ ఉత్తర్వులో రెట్రాస్‌పెక్టివ్‌అని అన్నారు. ఎక్సపరిమెంటల్ స్టేజ్‌లో ఉన్నాయి.

( అంతరాయం )

దానిని ఎలా తీసుకువస్తారు. నేను రెండు, మూడు కోట్ చేయదలచాను. డాక్టర్ రావుగారన్నారు. ఈసభలో ఉన్నవారందరికి ఈ పూర్తి మాన్యుల్ తెలియాలి. The Water Management Manual - Government of India. Ministry of Water Resources. Innovations in farm water application such as sprinklers and drip irrigation which have been widely adopted in the developed countries save water through mechanical control. Therefore, need to be experimented where the lifts are unfavorable or in areas where land leveling is either not possible or costly. చాప్టర్ 12లో particularly suited for orchards and vegetables. తరువాత Drip Irrigation in India - INCID. Indian National Committee on Irrigation and Drainage. దీనిలో High Initial cost of Drip equipment which unfortunately is not within the easy reach of all and marginal farmers. It is ideally suited to al row crops especially Coconuts, fruit trees, vegetables and flowers, commercial crops, Plantation crops etc. ఇంకొక మాట హిల్ ఏరియాస్‌కి, కోస్టల్ శాండీ బెల్ట్ and for semi arid zones it is not recommended. Other reasons for not recommending are the high initial cost, lack of awareness among farmers, inadequate technical input, high cost of sprayers and accessories etc. Water Management Manual: perspective problems and policy issues. Indian National Academy of Engineering says that in USA the total irrigated area is 62.2% under surface gravity and 36.7% under sprinklers and 1.1% under drip. Later two high initial investment and

energy వారు ఏమి చెప్పారంటే, యు.ఎస్.ఏ., లాంటి ధనిక దేశాల్లో డబ్బుకు కొదవ లేదు. అక్కడ ఈ రోజు 62.2 శాతం సర్ఫేస్ గ్రావిటి కింద ఉంది. స్ప్రింక్లర్స్ మీద 36.7 శాతం, డ్రిప్ ఇరిగేషన్ 1.1 శాతం ఉంది. ఎనర్జీ కూడా అవుతుంది. వారు రెకమెండ్ చేయలేదు. నేషనల్ వాటర్ పాలసీ Government of India, Ministry of Water Resources has stated that sprinklers and drip irrigation system should be adopted wherever it is possible. రీసెంట్‌గా నేషనల్ వర్క్ షాప్ ఆన్ మైక్రో ఇరిగేషన్ ఏప్రిల్ 27 and 28, 2007లో జరిగింది. Due to high initial cost, poor institutional support system, lack of skilled human resource, appropriate equipment and technology, resistance from mass of conventional system users etc., are the main reasons for poor progress even after two decades of its first introduction. ప్రాపర్ ఇక్విప్‌మెంట్, టెక్నాలజీ లేకపోవడం వల్ల ఈ సిస్టంని రెకమెండ్ చేయడం లేదు.అదేకాకుండా, ఈ పుస్తకంలో జాన్ కురియన్ Chief General Manager of NABARD, Mumbai says it is most suited for horticultural crops, vegetables etc., and found that applicability in hard rocky areas also beyond the purchasing capacity of small and marginal farmers and thus mainly adopted by large farmers. This can be used in abroad. Already Kuppam experience failed. Other farmers in Rayalaseema and Telangana had bad experience. ఇటువంటి భూములు తెలంగాణాలో ఉన్నాయి. కుప్పం లాంటి చోట్ల ఎక్స్‌పరిమెంట్ చేసి ఫెయిల్ అయ్యాము. మన ప్రాంతాల్లో బాగా ధనం ఉన్నవారు ఎక్స్‌పరిమెంట్ చేసి డ్రిప్‌కి వాడిన పైప్స్ చుట్టచుట్టి వెనక గోడౌన్‌లో పారవేశానన్నారు. గతంలో మంత్రుల స్టేట్‌మెంట్స్ వచ్చాయి. మా తోటలలో అయిందని వారన్నారు. మన ప్రాంతాలలో చేసేది అగ్రీ బిజినెస్ కాదు. తెలంగాణా రైతులు అగ్రీ బిజినెస్ చేయలేరు. ఎక్కడయితే నీరుందో వారు అక్కడ చేస్తారు. ఇక్కడ వ్యవసాయం జీవనాధారం. వారి కుటుంబాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో చేస్తారు. అందరూ రాత్రికి రాత్రే రీసర్చ్ లేకుండా, ఎక్స్‌పరిమెంట్ లేకుండా మొత్తం తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు రుద్దుతున్నారు. రేపటి నుండి వారు ప్యాట్రన్ మార్చుకుంటే ఎలా? రీసర్చ్ చేసిన సైంటిస్ట్‌లు ఎవరు? వారిని కాదని ఏకపక్షంగా తెలంగాణా ప్రజల మీద జీ.ఓ., రుద్దితే, తెలంగాణా అంటే పొన్నాల లక్ష్మయ్యగారు భుజాలు తడుముకుంటున్నారు.

శ్రీ కె. సుధీర్ కుమార్ః గౌరవ మంత్రిగారిని భుజాలు తడుముకుంటున్నారని అంటున్నారు. అలా అనవచ్చా?

( అంతరాయం )

శ్రీ కె. దిలీప్‌కుమార్ః నిన్న సుధీర్‌కుమార్‌గారు సభలో లేరు. వారికి తెలియదు. వారిని కూర్చోమనండి.

( అంతరాయం )

మంత్రిగారు నిన్న సభలో అన్నారు. అందుకే నేను సమాధానం చెబుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నేను ఏమీ సమాధానం చెప్పడం లేదు. చిన్న క్లారిఫికేషన్ మాత్రమే. గౌరవ సభ్యులను, ఎవరినీ నేను ఏమీ అనడం లేదు. దాని మీద కామెంట్ చేయడం లేదు. నాకు అర నిమిషం మైక్ ఇవ్వండి. ఇది భేషజాలకు పోయే సమయం కాదు.

మ.**1.40**

(అంతరాయం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నాకు అర్థం కానిది ఏమంటే, వారు ఏమన్నారో మిగతా వారు ఏమన్నారో నాకు అయితే అర్థం కాలేదు. ఏమన్నారు? భుజాలు తడుముకోవడమా? భుజాలు

తడుముకోవడం అంటే ఏమిటో నాకసలే తెలియదు. అది ఎలా తడుముకుంటారో ఒక సారి చూపెడితే బాగుంటుందేమో.

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఆయన ఏమన్నారంటే ప్రతి దానికి తెలంగాణా గురించి ఆవేశంగా మాట్లాడి యథావిధి యధా స్టైల్లో అన్నారు. దానికి నేను అన్నాను. నేను ఎందుకు అన్నాను అంటే , పోనీ ఆయన అన్న దానికే నేను సూటి రిప్లై ఇస్తాను.

MR. DEPUTY CHAIRMAN:You are deviating from the subject.

SRI K.DILIPKUMAR : I am coming to the subject. మమ్మల్ని తెలంగాణా ప్రాంత గ్రాడ్యుయేట్సు ఇంటలెక్చ్యువల్స్ మమ్మల్ని ప్రత్యేక సింగిల్ పాయింట్ ఎజెండా ఉన్న పార్టీ తరఫున పోటీ చేసినా కూడా మమ్మల్ని ఎన్నుకుని ఈ సభకు పంపించారు. తెలంగాణా గురించి మాట్లాడవద్దు అంటే ఎలాసార్? నా రిక్వెస్టు ఏమంటే, దయచేసి మీ ద్వారా నేను గవర్నమెంటును రిక్వెస్టు చేస్తున్నాను. నేను చాలా సహృదయంతో మీరు సభలో అన్నది విన్నాం, మేము పేపర్లలో చదివాము. జీవోను ఆపుతాము. ఇంత కన్ఫ్యూజింగ్ జీవో ఉంది కాబట్టి , అందరిలో ఆందోళన ఉంది కాబట్టి , రైతులు కూడా ఈ ప్రాంతంలో చాలా తీవ్రంగా ఆవేద చెందుతున్నారు కాబట్టి దయచేసి ఈ జీవోను రద్దు చేయండి. వేరే ఫార్మలో మీ ఎక్స్పర్మెంట్ కంక్లూడ్ అయిన తర్వాత అది నిజంగా రైతులకు పనికి వస్తుంది అనుకుంటే, రైతులు దానిని యాక్సెప్ట్ చేస్తే దానిని తెలంగాణా ప్రాంత ప్రజలలోకి కూడా తీసుకురండి. అమెండ్ చేయండి జీవో ఇప్పటికైనా సరే. మా రిక్వెస్టు కైండ్లీ క్యాన్సిల్ దట్ జీవో. I request the Government to kindly cancel the G.O. No.34.

Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 1.43 p.m., to meet again at 10.00 a.m., on Friday the 27th July, 2007)